ప్రజాశక్తి

ఆదివారం 2 నవంబర్ 2025   8 పేజీలు





గుంటూరు   పల్నాడు



మెల్లెంపూడిలో మురుగునీటి కందకం పూడుకుపోయి పొలంలో నిలిచిన నీరు

పంటను కుళ్లబెడుతున్న నీళ్లు



వర్షాలు ఆగి నాలుగు రోజులైనా మెల్లంపూడి అరటి తోటలో నిలిచే ఉన్న నీరు

- డ్రెయినేజీ కాల్వలు పూడుకుపోయి తరచూ ముంపు సమస్య
- కళ్లెదుటే కనిపిస్తున్నా, పదేపదే విన్నవిస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం, అధికారులు
- మంత్రి లోకేష్ అయినా స్పందించాలని రైతుల ఆవేదన

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

పల్లపు ప్రాంతాల్లోని పంటలను నీరు తరచూ ముంచెత్తుతోంది. రైతులు, కౌలురైతులు పెట్టిన రూ.లక్షల పెట్టుబడి వాననీటిలో కొట్టుకుపోతోంది. ఏళ్ల తరబడి ఈ సమస్య ఉన్నా పాలకులు మాత్రం పరిష్కరించడం లేదు. మండల పరిధిలో సుమారు 700 ఎకరాల వరకు సాగు భూమి ఉండగా వీటిల్లో 100 ఎకరాల వరకూ ముంపుబారిన పడుతోంది. ఇటీవల అధిక వర్షాలకు సుమారు 100 ఎకరాల్లో నీరు ఎక్కడికక్కడే నిలిచి వాణిజ్య పంటలైన పసుపు, అరటి, కంద రోజుల తరబడి నీళ్లలో నానుతున్నాయి. గత రెండు నెలల్లో పలుమార్లు ముంపు సమస్య ఎదురైంది. పొలాల వెంబడి ఉన్న డ్రెయినేజీ కందకాలు పూడుకు పోవడంతో

▸ 2లో

ముంపు నుండి శాశ్వత పరిష్కారానికి కృషి

త్వరలో గుంటూరు ఛానల్ విస్తరణ పనులు - పొలాల పరిశీలనలో కేంద్ర మంత్రి చంద్రశేఖర్



అప్పాపురం దగ్గర నల్లమడ వాగును పరిశీలిస్తున్న మంత్రి

ప్రజాశక్తి - పెదనందిపాడు

మొంథా తుపాను వల్ల కాకుమాను మండలం రేటూరు, అప్పాపురం గ్రామాల్లో నీట మునిగిన పైర్లను ఎమ్మెల్యే బి.రామాంజనేయులుతో కలిసి కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్నవి రెండే ప్రధాన సమస్యలని, అందులో ఒకటి గుంటూరు ఛానల్ విస్తరణ అని చెప్పారు. ఈ సమస్యను సిఎం చంద్రబాబు గుర్తించి గుంటూరు ఛానల్ ఆధునికీకరణ, విస్తరణకు రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించారని, పనులు త్వరలో ప్రారంభం అవుతాయని చెప్పారు. రెండో సమస్య నల్లమడ డ్రెయిన్ అని, బాపట్ల, పల్నాడు తదితర ప్రాంతాల నుంచి వస్తున్న డ్రెయినేజీ నీరంతా ఈ వాగులో వచ్చి కలుస్తుందని, వాగు సామర్థ్యం 22 వేల క్యూసెక్కులు కాగా ప్రస్తుత తుపాను వల్ల 42 వేల క్యూసెక్కుల వరద వచ్చిందని తెలిపారు. నల్లమడ డ్రెయిన్ సమస్యల శాశ్వత పరిష్కారానికి కెనాల్ విస్తరణ, బ్లాక్ అయిన వంతెనలను అందుబాటులోకి తేవడమే మార్గమన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ఆర్థిక భారం కారణంగా అన్ని పనులనూ ఒకే సంవత్సరంలో చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. నల్లమడ వాగు విస్తరణ, ఆధునీకరణ కోసం 450 ఎకరాలు అవసరమని గుర్తించామని, ఇందులో 120 ఎకరాల ప్రభుత్వ భూములు ఉండగా మిగిలిన 300కు పైగా ఎకరాలను సేకరించాల్సి ఉందని వివరించారు. ప్రస్తుతం భూమి ధరలు పెరిగిన కారణంగా, మరోసారి సమీక్షించి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ సమస్యను సిఎం దృష్టికి తీసుకెళ్లి రాబోయే బడ్జెట్లో ఇందుకు సంబంధించిన నిధులు కేటాయింపుల కోసం ప్రయత్నిస్తామని తెలిపారు. నల్లమడ డ్రెయిన్‌లో ప్రస్తుతం పేరుకుపోయిన పూడికలు కూడా త్వరలో తీయిస్తామన్నారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, కాకుమాను తహశీల్దార్ బి.వెంకటస్వామి, ఎంపీడీవో యుగకీర్తి, ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

రైతుల పరిస్థితిని సిసిఐ గమనించాలి

తుపాను నష్టం, పత్తి కొనుగోళ్లపై కేంద్ర మంత్రి సమీక్ష

2లో

మార్కెట్ రేటు ప్రకారమే పరిహారం ఇవ్వాలి

- బలవంతంగానైనా తీసుకుంటామనే బెదిరింపు సరికాదు
- 3న కలెక్టర్‌కు విన్నవిస్తాం : రైతు, కౌలురైతు సంఘాలు
- రైల్వేలైను కోసం భూసేకరణలో బాధితులతో సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న బొట్ల రామకృష్ణ

ప్రజాశక్తి - మేడికొండూరు

నడికుడి - గుంటూరు మార్గమధ్యలో నూతన రైల్వేలైను ఏర్పాటులో భాగంగా రైల్వే శాఖ చేపట్టే భూ సేకరణలో భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ విలువ ప్రకారం న్యాయమైన పరిహారం ఇవ్వాలని రైతుసంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్, కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి.రామకృష్ణ డిమాండ్ చేశారు. మండలంలోని మందపాడు గ్రామంలో బాధిత రైతులతో శనివారం నిర్వహించిన సమావేశానికి సూర్యదేవర వెంకటేశ్వరావు అధ్యక్షత వహించారు. అజయ్‌కుమార్, రామకృష్ణ మాట్లాడుతూ తరతరాలు నుండి ఉన్నకొద్దిపాటి భూములను నమ్ముకుని జీవిస్తున్నవారు ఆ భూమి కోల్పోవాల్సిన నేపథ్యంలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం గ్రామంలో ఎక్కువ మొత్తంలో రిజిస్ట్రేషన్లు పరిగణలో తీసుకొని, దానికి రెండున్నరెట్లు కలిపి పరిహారం ఇవ్వాల్సి ఉందని చెప్పారు. ఈ లెక్కన గ్రామంలో రూ.25 లక్షల రిజిస్ట్రేషన్ విలువ ఉన్న దృష్ట్యా పరిహారం రూ.60 లక్షలుపైనే ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. అయితే ఈ నిబంధనకు భిన్నంగా అధికారులు వ్యవహరిస్తున్నారని, గ్రామ సభే నిర్వహించకుండా మండల కేంద్రమైన మేడికొండూరులో సమావేశం పెట్టడం చట్టానికి విరుద్ధమని అన్నారు. రైతులకు తక్కువ పరిహారం ప్రకటిస్తూ భూములివ్వకుంటే బలవంతంగానైనా తీసుకోవాల్సివస్తుందని ఆర్‌డిఒ హెచ్చరికలు చేయడం

▸ 2లో

రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సస్పెన్షన్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలకసంస్థ గాంధీపార్క్ కలెక్షన్ కౌంటర్ సిబ్బంది నుండి వసూళ్లు చేసిన రూ.6,44,875లను మునిసిపల్ కార్పొరేషన్ ట్రెజరీకి చెల్లించకపోవడంపై రెవెన్యూ ఇన్‌స్పెక్టర్-4 (ఆర్ఐ) కె.సుబ్బారావును విధుల నుండి సస్పెండ్ చేసినట్లు నగర కమిషనర్ పి.శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సుబ్బారావు గాంధీ పార్క్‌లో టికెట్ కౌంటర్ సిబ్బంది నుండి వసూలు చేసిన నగదుని జిఎంసి ట్రెజరీకి చెల్లించలేదని తమ దృష్టికి వచ్చిందని, తక్షణం ప్రాథమిక విచారణ చేయించగా, దుర్వినియోగానికి పాల్పడినట్లు నిర్థారణైందని పేర్కొన్నారు. విచారణ నివేదిక మేరకు సుబ్బారావును విధుల నుండి సస్పెండ్ చేశామని, క్రిమినల్ కేసు నమోదు చేయించాలని, గాంధీపార్క్ ప్రారంభం నాటి నుండి కౌంటర్ కలెక్షన్‌పై, డిపార్ట్మెంట్ కలెక్షన్ ద్వారా నగరపాలక సంస్థకు చెల్లించే మరుగుదొడ్లు, కళ్యాణ మండపాలు తదితర పన్ను చెల్లింపుపై పూర్తిస్థాయి విచారణ చేసి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించామని తెలిపారు.



మాట్లాడుతున్న సుప్రీంకోర్టు జడ్జి జెకె మహేశ్వరి

కేసుల్లో మధ్యవర్తిత్వంపై వర్క్‌షాప్

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

రాజీపడదగిన కేసులను పరిష్కారంలో మధ్యవర్తిత్వంపై ఒకరోజు వర్క్‌షాప్ మంగళగిరి మండలం కాజలోని ఆంధ్రప్రదేశ్ న్యాయాధికారుల శిక్షణా కేంద్రంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ జె.కె.మహేశ్వరి, ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్‌ఠాకూర్, జ్యుడీషియల్ అకాడెమీ బోర్డు ఆఫ్ గవర్నర్స్ ప్రెసిడెంట్ జస్టిస్ రవినాథ్ తిల్హరీ, ఇతర హైకోర్టు న్యాయమూర్తులు, రిజిస్ట్రార్లు, అన్ని జిల్లాల జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీల ప్రధాన జిల్లా న్యాయమూర్తులు, ఫ్యామిలీ కోర్టు ప్రిసైడింగ్ అధికారులు, ప్రతి జిల్లా నుండి ఒక అదనపు జిల్లా న్యాయమూర్తి పాల్గొన్నారు. ఏపీ జ్యుడీషి యల్ అకాడెమీ డైరెక్టర్ చింతలపూడి పురుషో త్తమ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ వర్క్‌షాప్ నిర్వహించారు. గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయికళ్యాణ చక్రవర్తి, రెండో జిల్లా కోర్టు న్యాయమూర్తి వై.నాగరాజ, ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి జి.చక్రపాణి, జిల్లా న్యాసేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జియాఉద్దీన్, న్యాయ అధికారులు, రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అదారిటీ సభ్య కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ ఆథారిటీ డిప్యూటీ సెక్రటరీ, అన్ని జిల్లాల జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీల కార్యదర్శులు, ప్రతి జిల్లానుండి మేజిస్ట్రేట్లు హాజరయ్యారు.

బ్రిటిష్ వారిని ఎదిరించిన ధీశాలి బిర్సాముండా

నివాళులర్పించిన పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల

గుంటూరు కార్పొరేషన్‌లో అవినీతి తిమింగలాలు


లోపలి పేజీల్లో

రైతుల పరిస్థితిని సిసిఐ గమనించాలి

- తుపాను నష్టం, పత్తి కొనుగోళ్లపై కేంద్ర మంత్రి సమీక్ష
- నష్ట అంచనాలను త్వరగా వేయిస్తామని ప్రకటన

ప్రజాశక్తి-గుంటూరు

రైతు పక్షపాతిగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) పని చేయాలని కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. తుపాను ప్రభావం, ప్రత్యేకంగా పత్తి కొనుగోలుపై కలెక్టర్ కార్యాలయంలో శనివారం జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, ప్రత్తిపాడు ఎమ్మెల్యే డాక్టర్ బి.రామాంజనేయులుతో కలిసి అధికారులతో మంత్రి సమీక్షించారు. పత్తిని ఆరేసుకునే సదుపాయం రైతుకు లేదని, వారి వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని సిసిఐ వ్యవహరించాలని అన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గం కాకుమాను మండలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించామని, ఉద్యాన పంటలు, వ్యవసాయ పంటలు, పత్తి పంట తుపానుకు బాగా గురైందని చెప్పారు. అరటి, పసుపు పంటలకు హెక్టార్‌కు (రెండున్నర ఎకరాలు) రూ.35 వేలు చొప్పున ఖర్చవుతుందన్నారు. తుపాను వల్ల 2500 ఎకరాల్లో వరి నీటి మునిగిందన్నారు. ఇతర పంటలు 89 వేల హెక్టార్లు నీట మునిగాయని, శుక్రవారం నాటికి 2,500 హెక్టార్లు నీట మునిగి ఉండగా, శనివారం నాటికి 1500 హెక్టార్లు నీట మునిగిందని వివరించారు. త్వరితగతిన పంట నష్ట అంచనాలు వేయిస్తామన్నారు. పత్తి, మిరప, కూరగాయలు వంటి అన్ని ఉద్యాన, వ్యవసాయ పంటలు పరిగణనలోకి తీసుకుంటామని, కౌలు రైతులకు న్యాయం చేస్తామని అన్నారు. పత్తికి రూ.8110 మద్దతు ధర ప్రకటించామని, కొనుగోలులో ఏర్పడుతున్న సాంకేతిక అవరోధాలు అధిగమించేలా అధికారులకు సూచనలు చేశామని వివరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, సిసిఐ జనరల్ మేనేజర్ రాజేంద్రషా, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అయితా నాగేశ్వరరావు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ చౌదరి పాల్గొన్నారు.



తుపాను బాధితులకు చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - పెదకాకాని

ఇటీవల తుపాను కారణంగా మండలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న 141 కుటుంబాలలోని 385 మంది బాధితులకు రూ.3.80 లక్షల సాయాన్ని ఎమ్మెల్యే నరేంద్ర కుమాం శనివారం అందించారు. కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణకాంత్, టిడిపి మండల అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ, పెదకాకాని సొసైటీ చైర్మన్ ఎం.జయరామిరెడ్డి, నీటి సంఘాల చైర్మన్ భూషబాబు పాల్గొన్నారు.



పారిశుధ్యంపై నిర్మల ఫార్మసీ విద్యార్థుల ప్రచారం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరిలోని నిర్మల ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో భాగంగా రెండో రోజైన శనివారం 'పరిశుభ్ర గ్రామం – హరిత గ్రామం' అంశంతో నిర్వహించారు. అతిథులుగా మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ శకుంతల, ప్రధానోపాధ్యాయులు సిహెచ్ మంజులా, వార్డు పరిపాలనా కార్యదర్శి జయశ్రీ, శానిటరీ – పర్యావరణ అధికారి శ్రీనివాసరావు హాజరయ్యారు. శకుంతల మాట్లాడుతూ యువత ముందుకొస్తే ప్రతి గ్రామం ఆరోగ్యకరంగా, పచ్చదనంతో మార్పు చెందుతుందని అన్నారు. మంజులా మాట్లాడుతూ సమాజంలో మార్పు విద్యార్థుల ద్వారా వేగంగా వస్తుదన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛత ర్యాలీని అదనపు కమిషనర్ ప్రారంభించారు. అనంతరం మొక్కలు నాటారు. కళాశాల సెక్రటరీ – కరస్పాండెంట్ రేవరెండ్ సిస్టర్ జి.నిర్మల జ్యోతి, ప్రిన్సిపల్ డాక్టర్ బి.పాములరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రేఖా నరేష్‌బాబు పాల్గొన్నారు.



జిల్లా గ్రంథాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం

ప్రజాశక్తి - గుంటూరు : స్థానిక అరండల్‌పేటలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శనివారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి.సుబ్బరత్నమ్మ పూలమాలమాలలేశారు. కార్యదర్శి మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర సాధన కోసం 58రోజులపాటు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలు అర్పించి, ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. నవంబర్ 1ని ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవంగా ప్రభుత్వం ఖరారు చేసిందన్నారు. దేశంలో తొలిభాషా ప్రయుక్త రాష్ట్రంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందిందన్నారు. భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు చేయాలన్న పొట్టి శ్రీరాములు కల నిజమైన రోజు ఇది అన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఆర్.కుమార్, లైబ్రేరియన్స్ జి.శ్రీనివాసరావు, వి.విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా స్థానిక మారిస్‌పేటలోని పొట్టిశ్రీరాములు విగ్రహానికి పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులతో కలసి పట్టణ ఆర్య వైశ్య సంఘ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తెనాలి కార్యదర్శి అచ్యుత సాంబశివరావు పూలమాలలేశారు. పొట్టి శ్రీధర్, నరసింహారావు, పి.శివ, హరిప్రసాద్, రఘునాథ గుప్త, సుబ్బరావు, నగేష్, అమరవాణి, మల్లికార్జునరావు, భాస్కర్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఎక్కువ కష్టాలు, బాధలు రైతులకే : సిపిఐ రామకృష్ణ



ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

తుపాను కారణంగా కుంచనపల్లి,ప్రాతూరులో దెబ్బతిన్న పంట పొలాలను సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాను వల్ల గుంటూరు, కృష్ణ, ఎన్టీఆర్ జిల్లా, బాపట్ల జిల్లా ఉభయగోదావరి జిల్లాలో తీవ్రంగా రైతులు పంట నష్టపోయారని అన్నారు. వరి, మెట్ట పంటల నష్ట ఒకరకమైతే పండ్ల తోటలు, ఇతర కూరగాయల పంటలు దెబ్బతిని ఒక్కొక్క రైతు ఎకరాకు రూ.లక్షన్నర పైన నష్టపోతున్నారని అన్నారు. వరి, మెట్ట పంటల రైతులకు ఎకరాకు రూ.30 వేల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యాన పంటలు నష్టపోయిన వారికి పూర్తిగా పెట్టుబడి అంతా సహాయం చేయాలన్నారు. రాష్ట్రంలో అందరికంటే ఎక్కువ బాధలు, అప్పుల్లో ఉన్నవారు రైతులేనన్నారు. సత్యసాయి జయంతి అనే పేరుతో ఆరుగురు మంత్రులతో కమిటీ ఎందుకని ప్రశ్నించారు. రైతులకు జరిగిన నష్టంపై రెవెన్యూ మంత్రిని కలిసి విన్నవిస్తామన్నారు. పరిశీలనలో నాయకులు ఎం.నాగేశ్వరరావు, జె.అజయ్ కుమార్, జిల్లా కార్యదర్శి కె.మాల్యాద్రి, చిన్ని తిరుపతయ్య పాల్గొన్నారు.



నల్లబర్లీ పొగాకు అమ్మిన రైతులకు నగదు చెల్లించాలని వినతి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

గుంటూరు జిల్లాలో నల్లబర్లీ పొగాకు అమ్మిన రైతులకు ప్రభుత్వం నుంచి డబ్బులు ఇంకా రాలేదని, వెంటనే చెల్లించాలని గుంటూరు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కల్లూరి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాకు శనివారం వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రెండున్నర నెలల క్రితం పొగాకును ప్రభుత్వానికి రైతులు విక్రయించారని, జిల్లాలో 700 మంది రైతులకు రూ.7.5 కోట్లు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉందని చెప్పారు. పొగాకు వేసిన వాళ్లలో ఎక్కువమంది పేద బలహీన వర్గాలకు చెందిన కౌలు రైతులని, చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో రబీ సీజన్లో ఏ పంటనూ వేయలేకపోయారని చెప్పారు. చొరవ తీసుకొని ప్రభుత్వం నుంచి డబ్బులిప్పించాలని కోరారు.

తుపాను బాధిత కుటుంబాలకు బలసాని కిరణ్‌కుమార్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి - పెదనందిపాడు : మండలంలోని గోగులమూడిలో ఇటీవల సంభవించిన తుపాను వల్ల నష్టపోయిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించే విషయంలో ఆరు కుటుంబాలకు నష్టపరిహారం అందకుండా కూటమి నాయకులు అడ్డుకున్నారని వైసిపి మండల కన్వీనర్ షేక్ కాసిం పీరా తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బలసాని కిరణ్ కుమార్ బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారన్నారు. కార్యక్రమంలో నాయకులు షేక్ గులాం రసూల్, ఎ.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : తుపాను ప్రభావంతో పెదవడ్లపూడి గ్రామంలో అనేక కుటుంబాలు ఇళ్లలోకి నీరు చేరి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో బాధితులకు మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ నిత్యావసర సరుకులు, కొంత నగదు సహాయం పంపిణీ చేశారు. గ్రామంలోని ప్రతి ప్రభావిత కుటుంబానికి ఆహార ధాన్యాలు, నూనె, పప్పులు, కూరగాయల ప్యాకెట్లు అందజేశారు. టిడిపి నాయకులు మాదల రమేష్ బాబు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నేడు కొలకలూరులో ఇ.ఎన్.టి వైద్య శిబిరం

ప్రజాశక్తి - తెనాలి : మండలంలోని కొలకలూరులో సహాయా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం చెవి, ముక్కు, గొంతు సంబంధిత వ్యాధులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ జొన్నలగడ్డ అనుపమ్ శనివారం తెలిపారు. ఎబిఎం చర్చి ఎదురుగా గల బాబు జగ్జీవన్ రామ్ రీడింగ్ రూమ్ ఆవరణలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 వరకు నిర్వహించే శిబిరంలో సీనియర్ ఇ.ఎన్.టి సర్జన్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు వైద్య సేవలు అందిస్తారని తెలిపారు.

7న ఎన్జీ రంగా జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - పొన్నూరు : ఆచార్య ఎన్జీరంగా 125వ జయంతి వేడుకలు ఈనెల 7న గుంటూరు లాం ఫారం నందు జరుగుతాయని ఎన్జీ రంగా ట్రస్ట్ రామినేని కిషోర్‌బాబు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా రంగా జీవిత చరిత్ర ఫొటో ఎగ్జిబిషన్, అధునాతన వ్యవసాయ పరికరాల ప్రదర్శన, నూతన వంగడాల ప్రదర్శన ఉంటుందని చెప్పారు. ముఖ్య అతిథిగా సిఎం చంద్రబాబు హాజరవుతారని అన్నారు.



పంట పొలాలలో వర్షపు నీరు బయటకు పెట్టేందుకు రోడ్డుకు అడ్డంగా రైతులు తీసిన గండ్లు

పంటను కుళ్లబెడుతున్న నీళ్లు

(మొదటి పేజీ తరువాయి)

పొలాల్లో నీరు బయటకు వెళ్లడానికి వీల్లేక పంటలను ముంచెత్తుతోంది. తాజాగా మొంథా తుపాను వల్ల నాలుగు రోజుల కిందట భారీ వానలకు కుంచనపల్లిలో ఆకుకూరల రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఒక్కో ఎకరానికి రూ.1.30 లక్షల నుండి రూ.లక్షన్నర వరకూ కౌలుకు తీసుకొని అప్పుల ద్వారా రూ.వేలల్లో పెట్టుబడులు సమకూర్చుకుని ఆకుకూరలు సాగుచేశారు. ఈ మడుల్లో వర్షపు నీరు నిలిచి ఆకు కూరలన్నీ కుళ్లిపోతున్నాయి. అయినా అధికారులు, ప్రభుత్వంలో చలనం లేదు. పొలాల మమధ్య కందకాలను పూడిక తీయించే ప్రయత్నమే కనిపించడం లేదని రైతులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. రైతుసంఘం నాయకులు పలుమార్లు ఆయా పొలాలను పరిశీలించి అధికారులకు విన్నవించినా పట్టించుకోని నేపథ్యంలో రైతులే నానా అవస్థలు పడుతున్నారు. పొలంలోని నీటిని బయటకు పంపడానికి రోడ్డుకు అడ్డంగా గండ్లు కొట్టించుకుంటున్నారు. తమ దీనస్థితిని ప్రభుత్వం గుర్తించాలని, కనీసం ఇక్కడి నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి లోకేష్ స్పందించాలని, సమస్య పరిష్కారానికి పూనుకోవాలని రైతులు కోరుతున్నారు.

మార్కెట్ రేటు ప్రకారమే పరిహారం ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

దారుణమని అన్నారు. భూసేకరణకు గ్రామంలో 70 శాతం మంది ఆమోదం ఉండాలని, ఇవేమీ లేకుండా భూములు తీసుకోవాలని చూస్తే పోరాటం తప్పదని అన్నారు. సిరిపురం గ్రామంలోని రైల్వే కింద భూములు కోల్పోతున్న పేదలందరికీ ప్రత్యేకంగా ఇళ్లు నిర్మించి ఆదుకోవాలని కోరారు. ఈ అంశాలపై జిల్లా కలెక్టర్‌కు 3వ తేదీన విన్నవించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ భూ పోరాట కమిటీని వేశారు. సమావేశంలో నర్రా మురళీకృష్ణ, కోట మహేష్, కనకమేడల సూర్యనారాయణ, వెదుళ్లపల్లి వీరాంజనేయులు, వి.రాంబాబు, సయ్యద్ ఇక్రియ పాల్గొన్నారు.

ఉండవల్లిలో పనిచేయని సెల్ సిగ్నల్స్

ప్రజాశక్తి- తాడేపల్లి

ఇటీవల వచ్చిన తుపాను దగ్గర నుండి ఉండవల్లిలో సెల్‌ఫోన్ సిగ్నల్ ఐడియా కంపెనీ మినహా అన్ని కంపెనీలు సిగ్నల్ పనిచేయడం లేదు. తమవారికి అవసరాల నిమిత్తం ఫోన్ చేయాలంటే సాధ్యం కావడం లేదని ఉండవల్లి వాసులు వాపోతున్నారు. సెల్ఫోన్ సిగ్నల్స్ ఎందుకు పనిచేయట్లేదు అని కంపెనీ వాళ్ళు ను సరైన సమాధానం లేదంటున్నారు. ఆయా కంపెనీల వారు స్పందించి సిగ్నల్ సరిచేయాలని కోరుతున్నారు.

మోటారు షెడ్డులో తాచుపాము

ప్రజాశక్తి - దుగ్గిరాల



షెడ్డులో కనిపించిన పాము

డెల్టా ప్రధాన కాలువ బకింగ్ హామ్ కెనాల్‌కు ఉత్తరం వైపు స్థానిక క్రొత్తలాకుల వద్ద రైతు మెడబలిమి మల్లికార్జునరావు పొలంలో ఉన్న మోటార్ షెడ్డులో పాము కనిపించింది. ఈ ప్రాంతంలో తరచు పాములు కనిపిస్తూనే ఉంటాయని రైతు తెలిపారు. నెలరోజుల కిందటే తాము షెడ్డులో చూసామని అయితే వెళ్తుందేమోననుకున్నాను. ఇటీవల వర్షాలు అధికంగా ఉండటంతో పొలాలకు నీరు పెట్టే అవసరం రాలేదని అందువలన షెడ్డులోకి వెళ్లే పని లేదని తెలిపారు. వారం రోజుల కిందట చూసి బయటకు వెళ్తుందేమోనని షెడ్డు తలుపు తీసి ఉంచామని చెప్పారు. షెడ్డులో ఎరువుల బస్తాల వెనుక చుట్ట వేచుకొని ఉందని తెలిపారు. యార్డు సమీ పంలో ఉన్న దళితవాడకు చెందిన వ్యవసాయ కార్మికుడు పామును పట్టుకుని బస్తాలో వేసి వేరే చోటికి తీసుకెళ్లి వదిలిపెట్టినట్టు రైతు తెలిపారు.

చోరీ కేసులో నిందితులు అరెస్టు

ప్రజాశక్తి - పెదకాకాని

మండల పరిధిలోని ఆటోనగర్ సమీపంలోని హైదరాబాద్ రేసింగ్ క్లబ్లో గత నెల 27వ తేది రాత్రి తమ కార్యాలయంలో సుమారు నాలుగున్నర లక్షలు చోరీ జరిగిందని అప్పట్లో ఫిర్యాదు ఇచ్చారు. సిఐ టి.పి. నారాయణస్వామి ఇటీవల జరుగుతున్న మండలంలో జరుగుతున్న వరస దొంగతనాల దృష్టిలో ఉంచుకొని తన సిబ్బందిని అప్రమత్తం చేశారు. శనివారం పెదకాకాని ప్రాథమిక వైద్యశాల వద్ద చోరీ చేసిన నిందితులను చాకచక్యంగా పట్టుకున్నారు. వారి నుంచి రూ. 3లక్షలు, చోరీకి ఉపయోగించిన ఆటోని స్వాధీనం చేసు కున్నట్లు సిఐ తెలియజేశారు. కేసును త్వరితగతిన ఛేదించిన హెడ్ కానిస్టేబుల్స్ శ్రీనివాసరావు, సుబ్బారావు, కానిస్టేబుల్స్ సుధాకర్, శ్రీనివాసులు, ఇర్ఫాన్‌ను అభినందించారు.

ఆలయంలో కరపత్రాలపై ఫిర్యాదు

ప్రజాశక్తి - తెనాలి

ఆలయంలో వివాదాస్పద కరపత్రాలు దర్శనమివ్వడంతో ఈవో పోలీసులను ఆశ్రయించారు. సేకరించిన వివరాల ప్రకారం స్థానిక గంగానమ్మపేట పాత శివాలయం ఈవో రమణకుమారి, అర్చకులు అమరేంద్ర అవినీతికి పాల్పడుతున్నారంటూ భక్త బృందం పేరిట ముద్రించిన కరపత్రాలు శనివారం ఆలయ ప్రాంగణంలో ప్రత్యక్షమ య్యాయి. దీనిపై దర్యాప్తు చేపట్టాలని కోరుతూ రమణకుమారి టూ టౌన్ పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు విచారణ చేపట్టారు.

జాతీయ లోక్అదాలపై అవగాహన పెంచండి

ప్రజాశక్తి - తెనాలి

డిసెంబర్ 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ పై కక్షిదారులలో అవగాహన పెంచాలని రెండవ అదనపు ఫస్ట్ క్లాస్ జ్యుడీషల్ మ్యాజిస్ట్రేట్ పి.రాజశేఖర్ చెప్పారు. కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజీ పడ దగిన క్రిమినల్ కేసులను పరిష్కరించుకునేందుకు బాధితులకు, ముద్దాయిలకు అవగా హన కల్పించాలని కోరారు. సమావేశంలో చుండూరు, తెనాలిరూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్, కొల్లిపర, దుగ్గిరాల వేమూరు, ఎక్సైజ్ ఎస్సైలు పాల్గొన్నారు.

అవినీతిని అడ్డుకునేలా యువత ఎదగాలి

ప్రజాశక్తి - ఏఎన్‌యు

భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశంగా చెప్పుకుంటున్న ఈ రోజుల్లో ఇంకా అవినీతి, ఆర్థిక అసమానతలు ఉన్నాయనీ, వాటిని అడ్డుకునేలా నేటి యువత ఎదగాలని ఇన్చార్జి వీసి ఆచార్య కె.గంగాధరరావు అన్నారు. వర్సిటీలోని బాల మోహన్‌దాస్ సెమినార్ హాల్లో శనివారం విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. వీసి మాట్లాడుతూ దేశంలో అవినీతిని పారద్రోలేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటోందన్నారు. రెక్టార్ ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో ఆర్థికపరమైన అభివృద్ధికి మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు సంస్కరణలు తెచ్చారని, ఆయన మంత్రి వర్గంలో ఆర్థిక శాఖా మంత్రిగా ఉన్న డాక్టర్ మన్మోహన్‌సింగ్ మంచి పాలన అందించారని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం మాట్లాడుతూ యువత నైతిక విలువలు పెంపొందించుకోవాలని సూచించారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సురేష్ కుమార్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.వీరయ్య, ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య తేజోమూర్తి, యూజి పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య ఎన్.వి. కృష్ణారావు, సిఇ ఆలపాటి శివ ప్రసాదరావు. అసిస్టెంట్ రిజిస్ట్రార్ కావూరి శ్రీనివాసరావు, వై.రాధాకృష్ణ పాల్గొన్నారు.



ఘటనా స్థలిలో మృతి చెందిన నిషా (ఇన్‌సెట్‌లో) నిషా (ఫైల్‌ఫొటో)

రోడ్డు ప్రమాదంలో యువతి మృతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం ములకలూరు గ్రామం వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం చెందింది. హైదరాబాద్‌కు చెందిన నిషా (25) విజయవాడకు చెందిన మల్లిక స్కూటపై నరసరావుపేట వైపు వస్తుండగా సత్తెనపల్లి వైపు వేగంగా వెళుతున్న లారీ అదుపు తప్పి వారి పైకి దూసుకెళ్లింది. ఘటనలో నిషా అక్కడికక్కడే మృతి చెందింది. మల్లిక తీవ్ర గాయాలతో సమీప ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈవెంట్స్ పనుల నిమిత్తం కొన్ని నెలలుగా నరసరావుపేటలో నివసిస్తున్నారు. సమాచారం అందుకున్న రూరల్ పోలీ ఘటన స్థలాన్ని పరిశీ లించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి కారణమైన టిప్పర్ డ్రైవర్ పరారీలో ఉన్నారు.

వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - మాచర్ల



గాయపడిన అనిల్

గన్నవరం మాజీ సర్పంచ్ మణి ముద్దుల అనీల్ శనివారం గన్నవరం నుండి మాచర్ల ద్విచక్ర వాహంపై వస్తుండగా, కంభం పాడు వైపు నుండి గన్న వరం వైపు వస్తున్న ఆటో ఢీకొంది. అనిల్‌కు తీవ్రగాయాలు కాగా మాచర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.



బండిమీదకు దూసుకొచ్చిన లారీ

కూరగాయల బండిని ఢీకొట్టిన లారీ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

కూరగాయల బండిని లారీ ఢీకొట్టింది. ఈ సంఘ టన సత్తెనపల్లి పట్టణంలోని రఘురాంనగర్ రామాలయం సమీపంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. మద్యంమత్తులో ఉన్న లారీ డ్రైవర్ కూరగాయల బండి ని ఢీకోట్టడంతో బండి ధ్వంసమై కూరగాయలు చెల్లా చెదురయ్యాయి బండి మీదకు దూసుకొస్తున్న లారీని చూసి చిరువ్యాపారి పక్కకు పోయాడు. పట్టణ పోలీసు లకు చిరువ్యాపారి ఫిర్యాదు చేశాడు.

నోటీసు
మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ అడిషనల్ జూనియర్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. నెం.11/2025 ఇన్ ఓ.యస్.నెం. 806/2022

బిట్వీన్:
Valiveti Lakshmi Devi .... పిటీషనర్ / వాది
ఎదిరి
Valiveti Kusuma Kumari and others
.... రెస్పాండెంట్స్ /ప్రతివాదులు

To
R5 : Valiveti Parameswari,
W/o Late Suneel Kumar
R6 : Valiveti Sainath, S/o Late Suneel Kumar
R7 : Valiveti Lakshman S/o Late Suneel Kumar
All are R/o Chinavadlapudi village,
Mangalagiri Mandal, Guntur District.

పె నెంబరు దావాలో ఐ.ఎ 11/2025 పిటీషన్లో మీకు శ్రీ కోర్టు ద్వారాను మరియు పోస్టు ద్వారాను నోటీసులు చేయించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తము శ్రీ కోర్టు వారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు ది. 24-11-2025 తేదికి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం. 10-30 ని॥లకు మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యొదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు జవాను పిటిషన్ ను ఈ.పి. మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదాః 24-11-2025

టి.కె.ఆర్.సి. కుమార్,
టి. రాజ్యలక్ష్మి,
పిటీషనర్/వాది డిహెచ్.ఆర్. తరపు అడ్వకేట్
తెనాలి. సెల్ నెం. 9440 250 104

పేరు మార్పు ప్రకటన

గుంటూరు జిల్లా, మేడికొండూరు మండలం, పేరేచర్ల గ్రామానికి చెందిన పొత్తూరు షేక్ చిన హసన్ తండ్రి మస్తాన్ అను నా పేరు ఆధార్ కార్డులు రాకముందు తప్పుగా నమోదు అయింది. ప్రస్తుతం ఆధార్ కార్డు ద్వారా సరిచేసి నూతనంగా నా పేరు షేక్ పొత్తూరి చిన్న హసన్ గా మార్చుకోవడం జరిగింది. యావన్మంది ప్రజలు గమనించగలరు.

ఇట్లు
షేక్ పొత్తూరి చిన్న హసన్,
పేరేచర్ల గ్రామము.

BEFORE THE HON'BLE DY.REGISTRAR OF CHITS/ARBITRATOR AT NALGONDA
Dispute No. 18 of 2025

Between:
M/s Margadarsi Chit Fund Private Limited Banch Miryalaguda, Rep.by its Foreman / Branch Manager ...Disputant
AND
Ch.Ramesh Babu & others ...Opponents.
To,
01. Mr.Chevula Ramesh Babu, S/o.Ch.Mohan Rao, Age:45 years Occ:Accounts & Finance, O/o.Jay Sam Traders, Pulladigunta, Vatticherukuru, Guntur Dist. R/o. D.No.4-21-56, Chaitanyapuri, Koretipadu, Guntur Dist. (A.P).Pin:522007.
02. Mrs. Kolukulapalli Lakshmi, W/o.K.Prasada Rao, Age: 55 Years, Occ: House Keepar Cum Peon, Union Bank Of India, Arundalpet, Guntur Dist. R/o. D.No. 4-21-56, Chaitanyapuri 4th lane, Koritipadu, Guntur Dist. (A.P). Pin:522007.
03. Mrs. Nissankararao Krishna Syamala, W/o.N.Jaya Prakash, Age: 62 Years, Occ:Prorerty Holder, M/s. Hemachendra Cotton Estates, Etukuru By-pass Road, Guntur. R/o.D.NO.2-14-117/50-C, 3rd Lane Extra, Syamala Nagar, Guntur Dist. (A.P). Pin:522003.
04. Mr.Nissankararao Rajasekar, S/o.N.Jayaprakash, Age:62 Years, Occ:M/s.J.P and Sons Traders, Etukuru, By-Pass Road, Guntur Dist. R/o. D.No.2-14-117/50-C, 3rd Line Extra, Syamala Nagar, Guntur Dist. (A.P), Pin. No.522006.
...Opponents

Whereas the above named disputant filed the above dispute for Rs.5,08,520-00 against all the Opponents for non payment of Subscriptions U/s.Chit Fund Acts, 1982. You are hereby required to appear before the Deputy Registrar/Arbitrator, Muncipal Complex at Nalgonda in person or through an Advocate on 18-11-2025 at 11-00 A.M. as to show-cause why this application should not be complied with. Also take notice that in default of your appearance on the above mentioned date and time, the case will be disposed off on its merits as exparte.

"By order of the Dy. Registrar of Chits/Arbitrator

Sd/-
Dy. Registrar of Chits/Arbitrator
Nalgonda. District Registrar Office
Muncipal Complex, Nalgonda.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి - పెదకూరపాడు

పెదకూరపాడులో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తుల దగ్గర్నుంచి రూ.10,100నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై గిరిబాబు తెలిపారు. వారిపై కేసు నమోదు చేశామన్నారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

నోటీసు
మహారాజశ్రీ 1st తెనాలి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఈ.పి.నెం.50/2025 ఇన్ ఓ.యస్.నెం304/2012

బిట్వీన్:
Shaik Gali Shaheed S/o Sk.Gafoor Saheb, Kantamrajukonduru ...డి.హెచ్.ఆర్
ఎదిరి
Nadendla Prabhakara Rao ...జె.డి.ఆర్
To,
JDR. Nadendla Prabhakara Rao, Teacher S/o Kondaiah, Mandal Elementary School, Penumaka Villege, Tadepalli Mandal, Gunutur Dist.

పై నెంబరు ఈ.పి.లో మీకు శ్రీ కోర్టు ద్వారాను మరియు పోస్టు ద్వారాను నోటిసులు చేయించినను మీరు తీసుకోపందుప ఈ ప్రకటన ద్వారా నోటిసు నిమిత్తము శ్రీకోర్టు వారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు ది.17-11-2025 వాయిదా వేపి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం.10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు ఈ.పి మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోరువారి ఉత్తర్వులతో)

వాయిదా:17-11-2025

Sri Gaddipati Ram Babu
డి.హెచ్.ఆర్. తరుపు అడ్వకేట్
తెనాలి.సెల్ నెం. 9490224350

HON'BLE DY.REGISTRAR OF CHITS/ARBITRATOR AT NALGONDA
Dispute No. 6 of 2025

Between:
M/s Margadarsi Chit Fund Private Limited Banch Miryalaguda, Rep.by its Foreman / Branch Manager ...Disputant
AND
B.Ramachandra Rao & others
...Opponents.
To,
Opp. No.02. Mr.Bollagani Srinivasa Rao S/o Kondalu, Age:35 years, Occ: Prop:M/s. Vijaya Durga Exports, Mahatma Gandhi Nagar, Opp: Y.B. NagarGuntur, A.P. R/o D.No.87-19-3800/1, Ist Line Mahatama Gandhi Nagar, Opp:Y.B.Nagar, Guntur-522006 Cell. No.9640583506
Opp. No.03. Mr. Duggempudi Lenin Reddy S/o Venkatarami Reddy, Age:44 years, Occ:Prop: M/s. Gopinath Chillies, near Ramalayam, Nallapadu, Guntur, R/o Flat. No.203, Lakshmi Deepika Enclave, near Ramalayam, Nallapadu, Guntur-522006, A.P. Cell. No.9000309618
Opp.No.04. Mr.Jakka Visweswara Rao S/o Jakka Venkateswara Rao, Age:43 years, Occ:Prop:JVR Chillies Traders, B.S.Bagavathi Cold Storage, Ankireddypalem, Guntur, R/o D.No.90-1-164/1, 2nd Line Venkataramana Colony, Guntur-522006 A.P.Cell.No.9866555106.
Opp.No.05. Ms. Batchanaboina Lakshmi Sirisha W/o Rama Chandra Rao, Ag:31 years, Occ: Joint Property Holder, R/o Flat. No.105, Sri Aditya Residency, Railway Station Road, Nallapadu, Guntur-522006, A.P. Cell.No.9000264447.
Opp.No.07. Mr. Bachanaboyana Anjaneyulu S/o Tirupataiah, Age:49 years, Occ:Prop: Sri Laskhmi Ganesh Cotton Traders, C/o Valien Cotton Mill, Etukuru Road, Guntur, R/o D.No.3-6, near Poleramma Temple, Nallapadu, Guntur-522000 A.P.Cell.No.9493156516.
....Opponents..

Whereas the above named disputant filed the above dispute for Rs.39,27,500-00 against all the Opponents for non payment of Subscriptions U/s.Chit Fund Acts, 1982. You are hereby required to appear before the Deputy Registrar/Arbitrator, Muncipal Complex at Nalgonda in person or through an Advocate on 18-11-2025 at 11-00 A.M. as to show-cause why this application should not be complied with. Also take notice that in default of your appearance on the above mentioned date and time, the case will be disposed off on its merits as exparte.

By order of the Dy. Registrar of Chits/Arbitrator

Sd/-
Dy.Registrar of Chits/Arbitrator
Nalgonda. District Registrar Office
Muncipal Complex, Nalgonda.

పాస్ పోర్ట్ పోయినది.

గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, కుంచనపల్లి గ్రామానికి చెందిన యెనుముల దిలీప్ (27), తండ్రి యెనుముల ఆంజనేయులు (లేట్). అక్టోబర్ 25 న మా గ్రామమైన కుంచనపల్లి నుండి జిరాక్స్ కోసం వడ్డేశ్వరం వెళ్లే దారిలో నా పాస్ పోర్ట్ (T8783592) 17-09-2019/16-09-2029పోయినది. ఎవరికైనా దొరికిన యెడల నా 8309324433 నంబర్ కి కాల్ చేసి ఇవ్వగలరని కోరుచున్నాను.

ఇట్లు
యెనుముల దిలీప్
కుంచనపల్లి.

నోటీసు
మహారాజశ్రీ 1st తెనాలి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం92/2019

బిట్వీన్:
Ravipati Lakshmi W/o Late Siva Naga Malleswara Rao, Angalakuduru Village
...వాది
ఎదిరి
Ravipati Hemanth and Others ...ప్రతివాదులు
To,
D4: Gorijavolu Kameswara Rao, S/o Devaiah, Age 65 years, Door No.2-24-44/B, Muthyalareddy Nagar, Guntur.

పై నెంబరు దావాలో మీకు శ్రీ కోర్టు ద్వారాను మరియు పోస్టు ద్వారాను సమన్లు చేయించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తము శ్రీ కోర్టు వారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు ది.17-11-2025 తేదికి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం.10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యొదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా:17-11-2025

Ch.Bala Vijayabhaskara Reddy,
వాది తరపు అడ్వకేట్,
తెనాలి, సెల్ నెం.9441028238.

<u>దావా సమన్లు (OR.5 R.1&5)</u>
మహారాజశ్రీ చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
<u>OS No : 203/2022.</u>

Between:-
మేతాని విజయలక్ష్మి, W/o (లేటు) మల్లిఖార్జునరావు, రామకృష్ణాపురం చీరాల. .... వాది
మరియు
The officer Incharge of EME RECORDS and others ..... ప్రతివాదులు
To
D3) మేతాని రమ్య, Age-30 స.లు
<u>నివాసం :</u> డోర్ నెం.4- 427,
నందిగామ రోడ్డు, రామకృష్ణాపురం,
సత్తెనపల్లి (మండలం), గుంటూరు.

పై నెంబరు దావాని వాది అయిన మేతాని విజయలక్ష్మిగారు తనని చనిపోయిన మేతాని మల్లిఖార్జున రావు గారికి 1st class legal heir గా declare చెయ్యమని మరియు మరణించిన వ్యక్తికి సంబంధించిన Death benefits వగైరా పరిహారములు పొందుటకు అనుమతి మంజూరు చేయవలసినదిగా కోర్టువారిని కోరుచూ పై నెంబరు దావాని దాఖలు చేసియున్నది.ఇందు నిమిత్తమై నీకు ఏమైనా అభ్యంతరములు ఉన్నయెడల ది. 20-11-2025వ తేదిన ఉదయం 10:30 నిమిషములకు పై కోర్టు వారి యెదుట స్వయంగా కానీ, లేదా వకీలు ద్వారా కానీ హాజరై మనవి చేసుకోవలెను, లేనిచో నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

కోర్టువారి ఆదేశాల ప్రకారము ప్రకటన జారీ చేయువారు.

బండారుపల్లి హేమంత కుమార్,
B.Com, BL
అడ్వకేట్ & నోటరీ (భారత ప్రభుత్వం)
చర్చి కాంపౌండ్ చీరాల.
Cell: 9440242350



ఎమ్మెల్యే జూలకంటికి మ్యాపును చూపుతున్న తహశీల్దార్

అక్రమణలు తొలగించాల్సిందే

ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

ప్రజాశక్తి - మాచర్ల

రెండు దశాబ్దాలుగా అడ్డు ఆపు లేకుండా సాగుతున్న అక్రమణలే మాచర్ల పట్టణాభివృద్ధికి అవరోధాలుగా మారాయని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అభిప్రాయపడ్డారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పట్టణంలో నూతనంగా నిర్మించనున్న ఇన్నర్‌రింగ్ రోడ్డు, కేంద్రీయ విద్యాలయం, వంద పడకల ప్రభుత్వాసుపత్రి, చిల్డ్రన్స్ పార్క్, టిడ్కో ఇళ్లల పునర్నిర్మాణం వంటి పలు అభివృద్ధి పనులపై రెవి న్యూ, మున్సిపల్ అధికారులతో ఆయన సమీక్షించారు. ఎమ్మెల్యే జూలకంటి అధికారులతో మాట్లాడుతూ, రోడ్డు విస్తరణ పనుల్లో అడ్డంకులుగా మారిన అక్రమణలు వెనుక ఎంతటి వారు ఉన్నా, తొలగింపు చర్యలు చేపట్టి, అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని సూచించారు. వాటర్‌గ్రిడ్, కేంద్రీయ విద్యా లయం సంబంధించిన నిర్మాణాలకు అవసరమైన స్థలాన్ని గుర్తించి, సంబంధించి శాఖలకు అప్పగించామని తహశీల్దార్ కిరణ్ కుమార్ ఎమ్మెల్యేకు వివరించగా, సంబంధిత పత్రాలను, రూట్ మ్యాప్‌ను పరిశీలించారు.మున్సిపల్ ఛైర్మన్‌మదార్ సాహెబ్, తహశీల్దార్ కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ వేణు బాబు, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ కొమెరదుర్గారావు పాల్గొన్నారు.

తల్లిదండ్రులు, విద్యార్థులతో అభ్యసన కార్యక్రమం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణం రామిరెడ్డి నారాయణ ఈటెక్నో ఇంగ్లీష్ మీడియం స్కూల్ తల్లిదండ్రులతో విద్యార్థులు అభ్యసనం కార్యక్రమం నిర్వహిస్తున్నామని స్టేట్ ఆర్ అండ్ డి హెడ్ వాణి అన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులతో అభ్యాసనాన్ని పంచు కునేందుకు నారాయణ విద్యా సంస్థలు వేదిక ఏర్పాటు చేశారు. స్థాయిలను బట్టి తరగతి గదులను ఏర్పాటు చేయడం, పాఠ్యాంశాలలోని అంశాల ఆధారంగా పజిల్, రోల్ ప్లే ఏర్పాటు చేయిం చామని ఎజిఎం లక్ష్మణ్ రెడ్డి, ప్రిన్సిపాల్ బాషా తెలిపారు. ఇటువంటి వేదికల ద్వారా అధ్యాపకులు విద్యార్థులకు బోధించే తీరు తల్లిదండ్రుల స్వయంగా పరిశీలించి తమ చిన్నారి విద్యా సామర్థ్యం తెలుసుకునే అవకాశం ఉందన్నారు. అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఒత్తిడి లేని విద్యా బోధన నారాయణ విద్యాసంస్థల ప్రత్యేకతన్నారు. జానకి రామిరెడ్డి, కో-ఆర్డినేటర్ గౌస్య, అడ్మినిస్ట్రేటివ్ సతీష్, వైస్ ప్రిన్సిపాల్ సరోజినీ అధ్యాపకులు పాల్గొన్నారు.



గురుమూర్తిని సన్మానిస్తున్న ఎస్ఈ, ఈఈలు

ఎస్పీఎఫ్ ఎస్ఐ గురుమూర్తికి సన్మానం

ప్రజాశక్తి - రెంటచింతల

సత్రశాల విద్యుత్ ప్రాజెక్టు రక్షణలో ఎస్పీఎఫ్ (స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్) ఎస్ఐ గురుమూర్తి తన విధులను అంకిత భావంతో నిర్వహించారని భారీ వాహనాలను రానీయకుండా నిలువరించారని విద్యుత్ ప్రాజెక్టు ఎస్ఈ కె. వెంకటరమణ కొనియాడారు. సీఐగా పదోన్నతి పొంది తూర్పుగోదావరి జిల్లా రాజోలు ఓఎన్జిసి(ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కమిషన్) బదిలీ పై వెళ్తున్న మూర్తి గౌరవార్థం సన్మాన సభ ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి జీఎం శ్రీనివాస్ అధ్యక్షత వహించి మాట్లాడారు. మూర్తి విధి నిర్వహణే ధ్యేయంగా నాలుగేళ్లుగా పని చేశారని చెప్పారు. అనంతరం దుశ్శాలువాలతో సత్కరించారు. ఆయన స్థానంలో ఎస్పీఎఫ్ ఎస్ఐగా రాష్ట్ర హైకోర్టు నుంచి వచ్చిన నారాయణరావు బాధ్యతలు చేపట్టారు. ఈఈలు సుబ్రహ్మణ్యం, నాగరాజు, మల్లేష్, సుబ్బారావు, పాపారావు పాల్గొన్నారు.

బ్రిటీష్ వారిని ఎదిరించిన ధీశాలి బిర్సాముండా



గిరిజన బాలికలతో కలెక్టర్ కృతిక శుక్లా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జన్ జాతీయ గౌరవ దివాస్ శనివారం ఘనంగా జరిగింది. బిర్సా ముండా, ఇతర గిరిజన స్వాతంత్ర సమర యోధుల జయంతిని నరసరావుపేట పట్టణంలోని గిరిజన సంక్షేమ వసతి గృహంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ కతిక శుక్లా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ భారత ఆదివాసీ స్వాతంత్ర్య పోరాటానికి జెండా పట్టిన ధీశాలి బిర్సా ముండా అన్నారు. చిన్న వయస్సు నుంచే బ్రిటీష్ పాలకులు, భూస్వాముల దోపిడీపై పోరాటం చేశారని చెప్పారు. "మన భూములు, మన జీవనం మన చేతుల్లోనే ఉండాలని నిర్ణయిం చుకున్నారని తెలిపారు. బిర్సా ముండా ఆయుధాలను కాకుండా నమ్మకాన్ని, ఆత్మ స్థైర్యాన్ని, ఆయుధాలుగా చేసుకున్నారని చెప్పారు. బిర్సా ముండాను ప్రజలు ప్రేమతో "ధర్తీ ఆభా" అని పిలిచేవారని తెలిపారు. బిర్సా ముండా ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. బిర్సా సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం గిరిజన స్వాభిమాన స్వాభీ మాన ఉత్సవాలు - 2025 జన్ జాతీయ గౌరవ్ దివాస్ ఈనెల నవంబర్ 15 వరకు కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. గిరిజన సంక్షేమ అధికారి సుబ్బయ్య గిరిజన నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం మొక్కలు నాటారు.

గిరిజన బాలికలకు కంప్యూటర్ కోర్సులు నేర్పించండి

నరసరావుపేట పోస్ట్ మెట్రిక్ గిరిజన బాలికల వసతి గహంలో విద్యార్థినులకు కంప్యూటర్ కోర్సులు నేర్పించాలని కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. 15రోజుల జన్ జాతీయ గౌరవ్ దివస్ వేడుకల నేపథ్యంలో స్థానిక బాలికల వసతి గృహాన్ని కలెక్టర్ సందర్శించారు. వసతి గృహంలో ఆర్వో ప్లాంటు, మెస్, వంటగదిని పరిశీలించారు. కొబ్బరి, వేప మొక్కలు నాటారు. బిర్సాముండా స్మృతిలో నిర్వహించే 15 రోజుల వేడుకలలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలు చేసుకోకుండా, చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. జిల్లా గిరిజన సంక్షేమ అధికారి దాసరి అమర్ సుబ్బయ్య, మున్సిపల్ కమిషనర్ జస్వంతరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఛైర్మన్ ఎస్.కె. రఫాని

రెండేళ్లలో అమృత్ పథకం పూర్తి

కొత్తగా 4 వేల కనెక్షన్లు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

రోజు మార్చి రోజు కాకుండా నిత్యం అన్ని ప్రాంతాల ప్రజలకు నీరివ్వాలన్న ఉద్దేశ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో మొత్తం బడ్జెట్ రూ.227 కోట్లు మంజూరితో ప్రవేశ పెట్టిన పథకమే అమృత్ పథకమని ఛైర్మన్ ఎస్.కె. రఫాని అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన చాంబర్‌లో శనివారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమృత్ పథకం రెండో విడత పనులను అమలు చేసేందుకు శ్రీకారం చుట్టా మన్నారు. మొదటి విడతలో నకరికళ్లు బుగ్గవాగు నుంచి చిలకలూరి పేట వద్ద ఉన్న మంచి నీటి చెరువుకు మంచి నీటి పైప్ లైన్ల నిర్మాన పనులు 40 కి.మీ. మేర 20 17 వ సంవత్సరం నుంచి 2019వ సంవత్సరం వరకు పేజ్-1 కింద సాగిందన్నారు. వాటిల్లో మున్సిపాలిటీ వాటాగా 61 శాతం ఉందన్నారు. నకరికల్లు నుంచి 40 కి.మీ.మేర పైప్ లైన్ వేశామన్నారు. అంటే కాకుండా పట్టణంలో మంచి నీటి సరఫరా చేయడానికి కొత్తగా 11కి.మీ. పైప్‌లైన్ల వేసి, పంపి హౌస్ నిర్మించటానికి ఖర్చు చేశామన్నారు. పట్టణంలో షుమారుగా 40 సంవత్సరాల కింద వేసిన సిమెంట్ పైపులు మెత కివ్వటం వల్ల పట్టణంలో మంచి నీటి పైపుల లీక్‌సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఈ పథకం ద్వారా ఆ సమస్య ఉందన్నారు. ఇప్పటికి పట్టణంలో మొత్తం 17 వేల మంచినీటి కనెక్షన్లు వున్నామన్నారు. రాబోయో రెండేళ్లలో అమృత పథకం పూర్తి చేసి పట్టణ ప్రజలకు శాశ్విత నీటి సమస్య లేకుండా చేస్తామన్నారు. అదే మాదిరి అండర్ డ్రైనేజ్ కాల్వల నిర్మాణానికి కూడా సుమారు రూ.25కోట్ల బడ్జెట్ తోప్రణాళిక సిద్ధంచేస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ డిఈఈ. రెహమాన్, ఏఈ నాగ బ్రహ్మచారి పాల్గొన్నారు.

కార్తీక పౌర్ణమి ఏర్పాట్లపై పరిశీలన

ప్రజాశక్తి - రెంటచింతల

రెంటచింతల మండలంలోని సత్రశాలలోని శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వాముల వారి దేవస్థానంలో ఈనెల 5వ తేదీన జరగబోయే కార్తీక పౌర్ణమి ఏర్పాట్లను శనివారం ఆర్డీవో మురళీకృష్ణ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ అధికారులకు పలు సూచనలు చేశారు. కార్తీక పౌర్ణమి రోజున జ్వాలాతోరణం ఏర్పాట్ల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆలయానికి విచ్చేసే భక్తులకు పార్కింగ్ సౌకర్యం, శానిటేషన్ ఏర్పాట్లు, వస్త్రాలు మార్చుకొనుటకు గదులు, టాయిలెట్స్ , వంటి సదుపాయాలు ఏర్పాట్లు చేయమని చెప్పారు. కృష్ణానది పుష్కర ఘాట్ల వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట రెంటచింతల తహశీల్దార్ మేరీ కనకం, ఆర్ఐ మన్మోహన్ ప్రసాద్, ఈవో గాదె రామి రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు ఉన్నారు.



అధికారులతో కలిసి ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఆర్డీవో

విద్యార్థి దశ నుండే క్రీడలపై మక్కువ పెంచుకోండి



కబడ్డీలో తలపడుతున్న క్రీడాకారులు



వాలీబాల్ క్రీడలో తలపడుతున్న క్రీడాకారులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విద్యార్థి దశ నుండే క్రీడలపై మక్కువ పెంచుకోవాలనీ, కీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని నారాయణ స్కూల్ ఈ టెక్నో ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఎజిఎం లక్ష్మణ్ రెడ్డి అన్నారు. నరసరావుపేట ప్రకాష్ నగర్ లోని చరిత రెడ్డి డిఫెన్స్, స్పోర్ట్స్ అకాడమీ ప్రాంగణంలో విద్యార్థులకు శుక్రవారం ప్రారంభమైన నారాయణ ప్రీమియర్ లీగ్ ఆటల పోటీలు శనివారం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి. ఎజిఎం లక్ష్మణ్‌రెడ్డి మాట్లాడుతూ 'నారాయణ' విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు పట్ల ఆసక్తి పెంచేందుకు అనుభవం కలిగిన పిడిలచే విద్యార్థులకు క్రీడలలో శిక్షణ ఇచ్చి ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రిన్సిపాల్ బాషా మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక దార్ఢ్యడం, స్నేహభావం పెంపొందిస్తాయన్నారు. ప్రతి ఒక్కరిలో పట్టుదల, కృషి ఉంటే దేనినైనా సాధించవచ్చని తెలిపారు. క్రీడల ద్వారా సమాజంలో మంచి గుర్తింపు క్రీడాకారులకు ఉంటుందన్నారు. కబడ్డీ, ఖోఖో, డాజ్‌బాల్, టగ్‌ఆఫ్ వార్, 100మీ, 200మీ, 400మీ, 400ఐ100 మీటర్ల పరుగు పందెం, షార్ట్ పుట్, స్టాండింగ్ బోర్డ్ జంప్, వాలీ బాల్, త్రో బాల్ ఆటల పోటీలు ఉత్సాహభరితంగా సాగా యన్నారు. ప్రతిభ విద్యార్థులను అగ్ని, నాగ్, త్రిశూల్, పద్వి గ్రూపుల వారీగా ఎంపిక చేసి ప్రతిభ చాటిన విద్యార్థుల వివ రాలు ప్రకటించారు. ప్రతిభ చాటిన విద్యార్థులను జోనల్ పోటీలకు ఎంపిక చేశామన్నారు. ఏఓ సతీష్, పిడి బ్రహ్మ రెడ్డి, డీన్ అనిల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరిహారం చెల్లించండి

ప్రజాశక్తి - మాచర్ల

గొర్రెల కాపరి జగ్గప్పల సాయిని రాళ్లు, కర్రలతో కొట్టి చంపిన రమావత్ బుడ్డా నాయక్‌ను కఠినంగా శిక్షించాలని, మృతుని కుటుంబానికి రూ.30లక్షల నష్టపరిహారం చెల్లించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం (జిఎంపిఎస్) రాష్ట్ర కార్యదర్శి పూసపాటి వెంకట్రావు, పల్నాడు జిల్లా నాయకుడు తిక్క నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహాన్ని పరిశీలించి, కుటుంబసభ్యులు, బంధువులను పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ సాటి మనిషి అని కనికరం లేకుండా కొట్టి హత్య చేయడం దారుణమన్నారు. మానవత్వాన్ని మంటగలిపే దుర్ఘటన అన్నారు. హత్య చేసిన వాడిని తక్షణమే కఠినంగా శిక్షించాలని, మృతుని కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని అన్నారు.

నూతన వాహనాల ప్రారంభం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మునిసిపాలిటీకి సంబంధించి మున్సిపాలిటీ సాధారణ నిధుల నుండి కొనుగోలు చేసిన రూ 57 లక్షల విలువైన శానిటేషన్ ట్రాక్టర్, డోజర్, జెసిబిలను శనివారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ వాహనాలు మున్సిపల్ పరిధిలో శుభ్రత, రోడ్డు రక్షణ, అభివృద్ధి పనులకు ఉపయోగపడతాయన్నారు. నరసరావుపేట పట్టణంలో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పేందుకు పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టినట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ జస్వంతరావు, డిఈ, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కల్పిస్తే చర్యలు

ప్రజాశక్తి - మాచర్ల

ట్రాఫిక్ విఘాతం కలిగించే వాహనదారులపై పట్టణ పోలీసులు శనివారం చర్యలు తీసుకొన్నారు. ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేసి, రహదారులను అడ్డుకునే విధంగా పార్క్ చేసిన వాహనాలను పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా అర్బన్ సిఐ టి. వెంకటరమణ మాట్లాడుతూ ట్రాఫిక్‌కు అంతరాయం కల్పిస్తే చర్యలు తప్పవని, ప్రధాన రహదారులపై వాహనాలు అడ్డంగా నిలపడం, అనధికారిక పార్కింగ్ వల్ల కలుగుతున్న ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే ప్రజలకు స్పష్టమైన సమా చారం ఇచ్చిన తర్వాతే ఈ చర్యలు చేపట్టినట్టు సీఐ వెంకట రమణ తెలిపారు.

ఇంజినీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం యలమంద గ్రామ పరిధిలోని నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్‌డే వేడుకలు జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా రవాణాధికారి జి.సంజీవ్ మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియా ప్రభావాల నుండి దూరంగా ఉంటూ లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. చట్టాన్ని గౌరవించాలని, రోడ్డు ప్రయాణం సమయంలో భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. నరసరావుపేట మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్. శివ నాగేశ్వర రావు, కళాశాల ఛైర్మన్ ఎం.వి. కోటేశ్వరరావు, వైస్‌ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, సెక్రటరీ మిట్టపల్లి రమేష్ బాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సునీల్, డీన్ అకాడెమిక్స్ డాక్టర్ హరికష్ణ ప్రసాద్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

జిజిహెచ్‌లో ఆర్థో ట్రామా బ్లాక్ నిర్మాణం

ప్రజాశక్తి - గుంటూరు

గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో రూ.10 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఆర్థో అండ్ ట్రామా బ్లాక్ నిర్మాణానికి ముందుకు వచ్చిన డెక్కన్ టుబాకో ఎక్స్‌పోర్ట్ ప్రైవేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ షఫిక్‌ఖాన్‌ను కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అభినందించారు. శనివారం జిజిహెచ్‌లో స్థానిక ఎమ్మెల్యే నసీర్ అహ్మద్‌తో కలిసి నిర్మాణానికి సంబంధించి కేంద్ర మంత్రి ఎంఒయు చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ షఫీక్‌ఖాన్ ఆయన తండ్రి అజీజ్ ఉల్లాఖాన్ పేరుతో ఆర్థిక సాయం అందిచంటం అభినందనీయం అన్నారు. జిజిహెచ్‌కి సాయం చేయటం ద్వారా ఇతర అనేక జిల్లాల రోగులకు లాభం చేకూరుతుందని, ఇక్కడ ప్రతి నెలా 350కిపైగా ఆర్థో సర్జీలు జరుగుతాయన్నారు. ఈ పరిస్థితుల్లో ఎమ్మెల్యే నసీర్, తాను సంప్రదించగా షఫిక్‌ఖాన్ ముందుకు వచ్చారన్నారు. ఇందులో 85 వార్డుబెడ్స్, 15 ఐసియు బెడ్లు, రెండు ఆపరేషన్ థియేటర్లు, 5 వెయిట్‌జోన్‌లు, ఒక ఫిజికల్ థెరపి రూమ్ తదితర సౌకర్యాలు ఈ నిర్మాణం ద్వారా ప్రజలకు అందుబాటులోకి వస్తాయన్నారు. నెల రోజులలో పనులు ప్రారంభించి, రాబోయే 18 నెలల్లో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురాబోతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలో దాదాపు రూ.82 కోట్ల విలువైన సౌకర్యాలను సిఎస్ఆర్ నిధులు, ప్రభుత్వ నిధులు జిజిహెచ్‌కు అందించామని తెలిపారు. మరిన్ని సౌకర్యాలు తీసుకురానున్నామని చెప్పారు.



షఫిక్‌ఖాన్‌ను సత్కరిస్తున్న మంత్రి పెమ్మసాని, ఎమ్మెల్యే నసీర్

ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ పెమ్మసాని చంద్రశేఖర్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి జిజిహెచ్ అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు. అలాగే బొంగరాలబీడు అభివృద్ధికి, ఎంసిహెచ్ బ్లాక్ నిర్మాణానికి, ఇతర అనేక మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నారు. ఆర్థో కేర్ బ్లాక్ నిర్మాణానికి సహకరిస్తున్న షఫీక్‌కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం షఫిక్‌ఖాన్‌ను కేంద్ర మంత్రి, ఎమ్మెల్యే సత్కరించారు. కార్యక్రమంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ యశస్వి రమణ, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, హజ్ కమిటీ ఛైర్మన్ హసన్ బాషా, జీడిఎంఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



సూపరింటెండెంట్ కు వినతి పత్రం అందిస్తున్న లస్కర్లు

తాత్కాలికంగా పనిచేస్తున్న లస్కర్లకు వేతనాలు చెల్లించాలి

ప్రజాశక్తి - తెనాలి

కృష్ణ వెస్టన్ డెల్టా పరిధిలో తాత్కాలిక ప్రాతిపదికన పనిచేస్తున్న లస్కర్లు వేతనాలు చెల్లింపు కోరుతూ ఆందోళన చేపట్టారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం సూపరింటెండెంట్ అనిల్‌కు వేతనాలు చెల్లింపు కోరుతూ శనివారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు నెలల కాలపరిమితికి నెలకు కేవలం రూ.10 వేలు చెల్లింపుకు అనుమతించి, ఏడాదికాలం పని చేయించుకుని కూడా జీతాలు చెల్లించలేదని చెప్పారు. కేవలం రూ.10వేలతో కుటుంబం గడవడమే కష్టమైతే, ఇచ్చే కొద్ది వేతనం కూడా ఏడాది పాటు పెండింగ్ పెడితే మనుగడ ఎలా అని ప్రశ్నించారు. అధికారులు తక్షణమే స్పందించి వేతనాల చెల్లింపుకు చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో జి.ఆశీర్వాదం, ఎం.ఏడుకొండలు, జంగారావు, పి.సాంబయ్య, వెంకటేశ్వరరావు, బుజ్జి బాబు, రామారావు, పవన్ కుమార్, కె.శేషయ్య, కె.వెంకటేశ్వరరావు, శివరాధాకృష్ణ, వంశీ పాల్గొన్నారు.

నేడు కంటే రంగారావు వర్థంతి సభ

ప్రజాశక్తి - మంగళగిరి

సిపిఎం గుంటూరు జిల్లా కమిటీ సభ్యులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్, కంటే రంగారావు 39వ వర్ధంతి సభ ఆదివారం నిర్వహిస్తున్న ఆపార్టీ పట్టణ కార్యదర్శి వి.వి.జవహర్‌లాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సభలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు, సిపిఎం సీనియర్ నాయకులు జె.వి.రాఘవులు, పి.బాలకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.ఎస్. చెంగయ్య పాల్గొంటారన్నారు. సిపిఎం సభ్యులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.



బహుమతులు అందచేస్తున్న కళాశాల సెక్రెటరీ తదితరులు

ఆకట్టుకున్న సైన్స్ ఎక్స్‌పో

ప్రజాశక్తి - గుంటూరు

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఇంజినీరింగ్ కాలేజిలో రెండ్రోజులపాటు నిర్వహించిన సైన్స్ ఎక్స్‌పో విజన్ 2025-26 ఆకట్టుకుంది. శనివారం ఈ ఎక్స్‌పో ముగిసింది. వేములూరిపాడు జెడ్పీహైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపి మొదటి బహుమతి గెలుపొందారు. స్మార్ట్ యాక్సిడెంట్ డిటెక్షన్ సిస్టమ్ అనే అంశంపై చేసిన ప్రాజెక్టులో సాహిత్య, లోహిత, భవానీ, ప్రసన్న బహుమతులు పొందారు. ద్వితీయ బహుమతి హిందూ కాలేజి హైస్కూల్‌కు చెందిన ఆనంద్, షరీఫ్, అనిల్‌కుమార్ తయారు చేసిన స్మార్ట్ లివింగ్ అండ్ టెక్నాలజీ ప్రాజెక్టుకు లభించింది. తృతీయ బహుమతి భాష్యం బ్లూమ్స్ విద్యార్థులు భరద్వాజ్, స్టీవెన్‌లు చేసిన స్మార్ట్ హ్యాండ్ కమ్యూనికేటర్‌కు లభించింది. కళాశాల సెక్రెటరీ చెరువు రామకృష్ణమూర్తి, డైరెక్టర్ డాక్టర్ పి.ఎం.ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బారావు, వైస్ ప్రిన్సిపాల్ వి.నర్సిరెడ్డి పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



రైతు సంఘం మంగళగిరి మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర నాయకులు వి.భారతి

ప్రజాశక్తి - మంగళగిరి

మొంథా తుపాను వలన కురిసిన వర్షాలు వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర నాయకురాలు వల్లూరు భారతి అన్నారు. స్థానిక రైతు సంఘం కార్యాలయంలో శనివారం మంగళగిరి మండలం రైతు సంఘం కమిటీ సమావేశం టి. ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. భారతి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ వరి పంట రైతులకు ఎకరానికి రూ 25 వేల రూపాయలు, వాణిజ్య పంటలకు ఎకరానికి 50 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈనెల 15వ తేదీన రైతు సంఘం మంగళగిరి మండల మహాసభ కాజు గ్రామంలో జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జన్న శివశంకర్రావు, రైతు సంఘం మంగళగిరి మండల కమిటీ సభ్యులు దాసరి గణేష్, గైరు బోయిన నాగేశ్వరావు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయం చూపకుండా ఇళ్లు తొలగిస్తే ఊరుకోం

ప్రజాశక్తి- తాడేపల్లి

గత 40 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్న కె.ఎల్.రావు కాలనీ ప్రజలకు ప్రత్నమాయ స్థలాలు చూపించకుండా ప్రభుత్వం ఖాళీ చేస్తే చూస్తూ ఊరుకోమని సిపిఎం నాయకులు తెలిపారు. శనివారం రాత్రి కె.ఎల్.రావు కాలనీలో సిపిఎం పట్టణ కమిటీ నాయకులు దొంతి రెడ్డి విజయభాస్కర్ రెడ్డి, కె.మేరీ, వి.సామేలు, కొండలు పర్యటించారు. సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణం పేరుతో కాలనీలోని ప్రాథమిక పాఠశాల బజార్ నుండి బకింగ్ హామ్ కాలువ హెడస్లూయిస్ వరకు ఉన్న సుమారు 100 ఇళ్లను తొలగించడానికి సిఆర్‌డిఏ అధికారులు మార్కింగ్ ఇచ్చినట్లు సిపిఎం నాయకులు ముందు పేదలు తెలిపారు. పేదలకు ప్రత్యామాయ స్థలాలు ఇవ్వడంతో పాటు ఇల్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షలు నగదు అందజేయాలని కోరారు. సిపిఎం పేదలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.



కె.ఎల్.రావు కాలనీ వాసులతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు



ఎన్నిక పత్రాలు చూపుతున్న నూతన కార్యవర్గం

ఐఎంఎ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - తెనాలి

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెనాలి శాఖ నూతన కార్యవర్గ ఎన్నిక శనివారం జరిగింది. ఎన్నికల అధికారి డాక్టర్ జి.శివప్రసాద్ బాబు తెలిపిన వివరాల ప్రకారం 2025-26 సంవత్సరానికి అధ్యక్షులుగా డాక్టర్ కె.శ్యామ్ ప్రసాద్, జాయింట్ సెక్రటరీగా డాక్టర్ టి.రాకేష్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా డాక్టర్ జి.రవి శంకరరావు, జనరల్ సెక్రటరీగా డాక్టర్ జి.కోటేశ్వర ప్రసాద్, కోశాధికారిగా డాక్టర్ టి.అఖిలేష్ ఎన్నికైనట్లు తెలిపారు. వీరి పదవీకాలం ఏడాది పాటు కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ జి.నరసింహారావు, డాక్టర్ ఎం.వి.సత్యనారాయణ, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

పంట నష్టపోయాం..

పరిహారం అందించండి

ఆవేదనకు గురవుతున్న రైతు అమ్మిశెట్టి శ్రీనివాసరావు (అయ్యన్న)



ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

మొంథా తుపాను ప్రభావంతో తాను వేసిన పంటలలో క్యాలీఫ్లవర్ పంట పూర్తిగా దెబ్బతిని నష్టపోయామని ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి గ్రామానికి చెందిన అమ్మిశెట్టి శ్రీనివాసరావు (అయ్యన్న) వాపోయారు. తుపాను ప్రభావంతో అధిక వర్షపాతం నమోదై, తాను వేసిన క్యాలీఫ్లవర్ పంటలో నీరు నిలబడి పంట పూర్తిగా దెబ్బతిన్నన్నారు. పంట వేసేందుకు ఎకరానికి 35000 పెట్టుబడి పెట్టామని అన్నారు. కౌలు 50,000 ఉందన్నారు.



నష్టపోయిన క్యాలీఫ్లవర్ పంటను చూపుతున్న కుంచనపల్లి రైతు, దెబ్బతిన్న క్యాలీఫ్లవర్ పంట

పంట సేద్యానికి , కూలీల ఖర్చులు తో కలిపి ఇప్పటికి లక్ష రూపాయలు నష్టపోయామన్నారు. తుపాను ప్రభావం తర్వాత వ్యవసాయ అధికారులు పంట నష్టం అంచనా వేశారన్నారు. పంట నష్టాన్ని పుడ్చుకునేందుకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందజేయాలని శ్రీనివాసరావు కోరారు.

జిఎంసి నోడల్ అధికారి కరీముల్లాఖాన్‌కు సిఎం అభినందనలు

ప్రజాశక్తి - గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రజలకు విస్తృను విస్తృతంగా జిఎంసి సేవలను అందించడంలో ప్రతిభ చూపిన నోడల్ అధికారి పఠాన్ కరీముల్లా ఖాన్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శనివారం తమ క్యాంప్ కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ పులి శ్రీనివాసులు, ఇతర అధికారులు కరీముల్లాఖాన్‌కు అభినందనలు తెలిపారు.



కరీముల్లాను అభినందిస్తున్న కమిషనర్



పెరుమాళ్ళపల్లి మేజర్ వద్ద జరుగుతున్న పనులు

కాల్వ కట్టకు మరమ్మతులు

ప్రజాశక్తి-ఈపూరు

మొంథా తుపాన్ ప్రభావంతో నాగార్జునసాగర్ కుడి ప్రధాన కాలువ కట్టపై పెరుమాళ్ళపల్లి మేజర్ మొదట్లో కోతకు గురైన ప్రాంతంలో శనివారం ఎర్తిపనులను చేపట్టినట్లు ఎన్ఎస్పి ఏఈఈ యుగంధర్ తెలిపారు. పంటలకు ఇబ్బంది లేకుండా ప్రస్తుతం మేజర్ కాలువలో రెండు దోనెలు ఏర్పాటు చేసి తాత్కాలిక మరమ్మత్తులు చేపడుతున్నామని కట్ట కోతకు గురైన ప్రాంతంలో శాశ్వత నిర్మాణం కోసం అంచనాలు రూపొందించి పంపినట్లు ఆయన తెలిపారు. వినుకొండ డీసీ అధ్యక్షులు గడిపూడి వేణుగోపాలరావు, కొండ్రముట్ల-2 సాగు నీటి సంఘం అధ్యక్షులు పాపిశెట్టి శ్రీనివాసరావు పనులను పరిశీలించారు.



పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సామాజిక పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ప్రజల సంక్షేమం కోసం కూటం ప్రభుత్వం కట్టుబడి ఉందని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి పట్టణంలోని ఎనిమిదవ వార్డులో జరిగిన పిం ఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ శనివారం పాల్గొన్నారు. ఇంటి ఇంటికి వెళ్లి వద్దులకు దివ్యాంగులకు అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు మస్తాన్ వలీ, టిడిపి నాయకులు యెలినేడి రామస్వామి, వివిధ వార్డు నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - క్రోసూరు

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం నిరుపేదలకు అండగా నిలు స్తుందని క్రోసూరు మాజీ యార్డ్ చైర్మన్ కాంద్రు కాశయ్య నీటిసంఘం అధ్యక్షుడు మన్నెం శ్రీను, నలజాల కోటేశ్వరరావు తెలిపారు. క్రోసూరులో లబ్ధిదారులకు పింఛను పంపిణీ చేశారు. డి.యోహాను, ఏ. పూర్ణచంద్రరావు, హస్సాను, చంటి, డాక్టర్ షరీఫ్, బాచి, మహబు సుభాని, రవి పాల్గొన్నారు.

సౌకర్యాలు కల్పించని ప్రభుత్వం ఎందుకు?

మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

భక్తులకు కనీస సౌకర్యాలు భద్రత అందించలేని ప్రభుత్వం ఎందుకని గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ మొన్న తిరుమలలో, నిన్న సింహాచలంలో, ఈరోజు శ్రీకాకుళం జిల్లా పలాసలోని కాశీబుగ్గ ఆలయంలో సుమారు 9 నుంచి 10 మంది అధికారుల నిర్లక్ష్యం వల్ల చనిపోయారని అన్నారు. అభివద్ధి చేస్తున్నామని ప్రగల్బాలపలికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్షేత్ర స్థాయిలో పనిచేసే నాయకులు లేకపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలో ఎంత పెద్ద పోలీసు వ్యవస్థ పెట్టుకొని ఇంత నిర్లక్ష్యం ఏంటని అన్నారు. అధికారంలో ఉన్నంతసేపు వైసిపి కార్యకర్తలపై నాయకులుపై అక్రమ కేసులో పెట్టడమే తప్ప ప్రజా క్షేమం వారికి పట్టడం లేదని అన్నారు. భక్తులు ఈ విధంగా చనిపోతుంటే ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రజలు ఆలోచించాలని అన్నారు. చనిపోయిన కుటుంబాలకు వైసీపీ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని తెలిపారు. చనిపోయిన వారి కుటుంబాలకి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని అన్నారు.

ఇళ్ల వద్దే పింఛన్లు పంపిణీ

కలెక్టర్ కృతికా శుక్లా

ప్రజాశక్తి-ముప్పాళ్ల

పింఛన్ లబ్ధిదారులు అందుబాటులో లేకపోయినా సమాచారం ఇచ్చి వారి ఇంటివద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేయాలని కలెక్టర్ కృతికా శుక్లా అన్నారు. మండలంలోని ఇరుకుపాలెం గ్రామంలో లబ్ధిదారులకు ఇంటి వద్దకి వెళ్లి స్వయంగా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటింటికి ఫించన్ల పంపిణీ ప్రక్రియ ప్రభుత్వం చేపట్టిన ఒక బహత్తర కార్యక్రమమనీ, జిల్లాలో మొత్తం 2లక్షల72వేల లబ్ధిదారులకు పింఛన్లు ఇచ్చామన్నారు. మండలాధికారులు మొదలుకొని క్రింది స్థాయి సిబ్బంది వరకు ఫించన్ల పంపిణీలో భాగస్వాములే అని అన్నారు. గ్రామస్తులు గ్రామంలో కొన్ని సమస్యలు తమ దష్టికి తీసుకురావడం జరిగిందనీ ఆ సమస్యల పట్ల పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి ఝాన్సీ రాణి, ఆర్డీవో రమణాకాంత్ రెడ్డి, మండల ప్రతేకాధికారి రామారావు, తహశీల్దార్ నగేష్, ఎంపిడివో రత్నం, డిఎల్ డివోరాజ గోపాల్, ఏపిఎం బాల స్వామి, ఏపివో ఏడుకొండలు, జూనియర్ అసిస్టెంట్ సాయి చరణ్ ప్రజాప్రతి నిధులు బత్తుల నాగేశ్వరరావు, దరువూరి శ్రీనివాసరావు, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పింఛన్ పంపిణీ చేస్తున్న కలెక్టర్ కృతిక శుక్లా



నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

పొట్టి శ్రీరాములుకు నివాళులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పొట్టి శ్రీరాములు జీవితం భావితరాలకు ఆదర్శమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శనివారం టిడిపి నియోజకవర్గ కార్యాలయంలో అమరజీవి చిత్ర పటానికి, పట్టణంలోని అమరజీవి విగ్రహానికి ఎమ్మెల్యే పూల మాల వేసి నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగం వల్లే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. రాష్ట్రా భివృద్ధికి ప్రతి ఒక్కరూ సంకల్పంతో కట్టుబడి పని చేయా లన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, పొట్టి శ్రీరాములు సేవా సమితి సభ్యులు కూటమి నేతలు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు పోరాట ఫలితంగా 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు అన్నారు. నరసరావుపేట పట్టణం చిలకలూరిపేట రోడ్డులోని కళాశాలలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాల వేసి నాతాని నివాళులర్పించారు. ఆంధ్ర ప్రజల ఆత్మగౌరవం కోసం శ్రీపొట్టి శ్రీరాములు చేసిన పోరాటం తెలుగు వారం దరికి స్ఫూర్తిదాయక మన్నారు. కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ, ఏపీ రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు.దివ్వెల శ్రీనివాసరావు అన్నారు. ఆంధ్రరాష్ట్రం అవతరణ దినోత్సవం సందర్భంగా సత్తెనపల్లి పట్టణంలోని మెయిన్‌రోడ్డులో ఉన్న పొట్టి శ్రీరా ములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాన్ని సైతం ఫణంగా పెట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధన సాధ్యం అయ్యింది అని అన్నారు. ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

పట్టణంలోని స్వామి వివేకానంద సేవాశ్రమంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ట్రస్ట్ ఫౌండర్ మెట్టు గోవిందరెడ్డి అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గోవింద రెడ్డి మాట్లాడుతూ మనకు ప్రత్యేక రాష్ట్రం కావాలని పొట్టి శ్రీరాములు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించి పెట్టాడని, వారి త్యాగనిరతిని ఈ భూమి ఉన్నంత కాలం ఆంధ్ర రాష్ట్ర ప్రజలు మరువలేరని తెలిపారు. రిటైర్డ్ హెడ్‌మాస్టర్ ఎం.పాపిరెడ్డి, హరిబాబు, పల్నాడు శ్రీనివాసరావు, స్వామి వివేకానంద సేవాశ్రమం లోని సభ్యులు పాల్గొన్నారు.

దాచేపల్లిలో కావ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

ప్రజాశక్తి-దాచేపల్లి

పట్టణంలోని అలంకార్ థియేటర్ రోడ్డులోని కావ్య మల్టీ స్పెషాలిటీ నూతన ఆస్పత్రి భవనం ప్రారంభోత్సవానికి శనివారం ముఖ్య అతిథులుగా గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు,సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ విచ్చేసి రిబ్బన్ కట్‌చేసి హాస్పిటల్‌ను ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఆస్పత్రిలోని ఆపరేషన్ థియేటర్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో కావ్య మల్టీ స్పెషాలిటి వైద్యులు డాక్టర్ వాసు రుసుం, డాక్టర్ కావ్య పోలిశెట్టి, ఆసత్రి సిబ్బంది, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



నూతన ఆస్పత్రిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మీనారాయణ



ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

వరద బాధితులకు సాయం

ప్రజాశక్తి - మాచర్ల

తీవ్ర తుఫాన్ వలన రాష్ట్ర ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని నానా వెతలుపడుతుంటే, వారికి అండగా నిలవాల్సిన వైసీపీ నాయకులు రాబందుల్లా మారి బురద రాజకీయాలు చేస్తున్నారని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని వరద ముంపు ప్రాంతాలైన 1, 15, 30, 31వ వార్డులలో పర్యటించిన ఆయన, తుపాను వరద బాధితులకు నిత్యావసర సరుకులు, నగదు సాయం అందించారు. అనంతరం అజాద్‌నగర్ కాలనీలో చంద్రవంక వాగుపై ఉన్నలో లెవల్ బ్రిడ్జి వరదల్లో పూర్తిగా దెబ్బతిన్న విషయం తెలుసుకుని పరిశీలించారు. శవ రాజకీయాలకు చేయడంలో జగన్‌రెడ్డి అండ్ కో పీహెచ్‌డి చేశారని విమర్శించారు. వరద బాధితులు, రైతులు ధైర్యంగా ఉండాలని, అందరికీ పరిహారం అందుతోందని ఎమ్మెల్యే జూలకంటి స్పష్టం చేశారు. తుపాను ప్రభావంతో నియోజకవర్గ పరిధిలోని దాదాదా వందల ఎకరాలో మిర్చి, పత్తి పంటలకు నష్టం వాటిల్లిందని, పంట నష్టపోయిన ప్రతిఒక్క రైతును ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మున్సిపల్ చైర్మన్ మదార్ సాహెబ్, తహశీల్దార్ కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ కొమెర దుర్గారావు, మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజబోయిన మల్లేశ్వరి మధు, వైస్ చైర్మన్ గుండాల శ్రీనివాసరావు, టీడీపీ సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జునరావు, కజ్జం సైదయ్య, బంగారమణ, బండ్ల బ్రహ్మం, శ్రీను, వార్డు, బూత్ ఇంచార్జులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఈపూరు

మొంథా తుఫాన్ ప్రభావంతో ఇల్లు కోల్పోయి నిరాశ్రయులైన బాధితులకు ఏపీ మోడల్ స్కూల్ ఉపా ధ్యాయులు వల్లెపు శ్రీనివాసరావు శనివారం సాయం చేశారు. మండలంలోని గోపువారి పాలెం గ్రామంలో జొన్నలగడ్డ దానియేలు కుటుంబ సభ్యులకు, అంగలూరు గ్రామంలో కోటా సుబ్బాయమ్మకు బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలు, నగదును అందజేశారు.

ఏపీఎన్జీవో అసోసియేషన్ తాలూకా అధ్యక్షునిగా రామారావు

ప్రజాశక్తి-ఈపూరు



ఈపూరు తాలూకా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షునిగా ఎస్. రామారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈపూరు ఎన్జీవో కార్యాలయంలో శనివారం జరిగిన ఎన్నికలకు ముఖ్య అతిథులుగా పల్నాడు అడహక్ కమిటీ చైర్మన్ ఎం.రామకృష్ణ, రామయ్య హాజరవ్వగా 11 మంది సభ్యులతో కూడిన అసోసియేషన్ సభ్యుల ఎన్నిక పర్యవేక్షణ అధికారిగా ఏవి కోటేశ్వరరావు వ్యవహరించారు. ఈ ఎన్నికలో కార్యదర్శిగా ఎ.ఏడుకొండలు, కోశాధికారిగా కె రమాదేవి, సహాధ్యక్షులుగా కూచి రామాంజనేయులు, ఉపాధ్యక్షులుగా జి వెంక టేశ్వరరావు,వి వెంకటాద్రి, ఎన్.వెంకట శివరామకృష్ణ, సహాయ కార్యదర్శులుగా బివిఎల్ ప్రసన్న కుమారి, యుసిహెచ్ మంగయ్య, షేక్ అబ్దుల్‌నబీ, మహిళా కార్యదర్శిగా ఎన్.పద్మావతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు ప్రమాణం చేశారు.



చెక్కులు పంపిణీ ఎమ్మెల్యే బ్రహ్మనందరెడ్డి

సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

ప్రజాశక్తి - వెల్దుర్తి

పేదల ఆరోగ్యానికి ఆసరా సీఎం సహాయ నిధి అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని, లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. 37 మంది లబ్ధిదారులకు రూ.26లక్షల, 80 వేలు విలువ చేసే నగదు చెక్కులను ఆయన పంపిణీ చేశారు. నియోజకవర్గ స్థాయి కూటమి పార్టీల నాయకులు, వెల్దుర్తి మండలం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టండి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ప్రభుత్వం తుపాన్ ప్రభావిత ప్రాంతాలలో సాధ్యమైనంతమేర ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడం అభినందనీయమని సామాజికవేత్త, ప్రముఖ న్యాయవాది మాదాసు భాను ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈ సారి ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టి ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా లోతట్టు ప్రాంతప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, వారికి అవసరమైన పునరావాస కేంద్రా లు ఏర్పాటు చేయడంతో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చేయగలిగారని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం, అధికారులు, కిందిస్థాయి సిబ్బంది సమన్వయంతో పని చేస్తే మంచి ఫలితాలు సాధించగలరని తెలిపారు. వర్షం కురిస్తే ప్రధాన వీధులన్నీ జలమయం అవుతున్నాయనీ, అటువంటి పరిస్థితి భవిష్యత్తులో కొనసాగకుండా చర్యలు చేపట్టాలని కోరారు. సరైన మౌలిక సదుపాయాలులేని కారణంగా పట్టణంలో పలు ప్రాంతాల్లో ఇంకా నీళ్లు నిలబడి ఉన్నాయని అధికారులు మురుగునీటి పారుదలపై దృష్టి పెట్టాలని భాను పసాద్ కోరారు.

సీనియర్ పాత్రికేయునికి పరామర్శ

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మాచర్ల నియోజకవర్గ సాక్షి పేపర్ ఇన్‌చార్జి, ఏపీ డబ్ల్యూజే యూనియన్ సీనియర్ నాయకుడు ఎమ్మెస్ నాగేశ్వరరావు అనారోగ్యంతో చికిత్స పొందిన ఏపీడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారావు, రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఏచూరి శివ, రాష్ట్ర కార్యదర్శి విద్యాధరణి మురళి, ఐజేయూ నాయకులు గాడిపర్తి శ్రీనివాసరావులు పరామర్శించారు. కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పారు. ఏపీ డబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారావు మాట్లాడుతూ ఏపీ డబ్ల్యూజే యూనియన్ అభివృద్ధి కోసం, తోటి జర్న లిస్టుల హితాన్ని కాపాడడంలో ఎమ్మెస్ నాగేశ్వరరావు విశేష సేవలు అందించారన్నారు. అనంతరం ఎంఎస్.నాగేశ్వరరావుకు ఆర్థిక సాయం అందించారు. జిల్లా నాయకులు నాగరాజు, మాచర్ల నియో జకవర్గ అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామమూర్తి, చిన్నపత్రికల సంఘం అధ్యక్షులు నరసరాజు, ఎం. రాంబాబు, పటాన్ జాన్‌ఖాన్, పాపారావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, పుల్లారెడ్డి, పల్నాడు జానీ, అక్బర్‌జానీ, చంద్రారెడ్డి, పగిడి పల్లి విజయ్, చెన్నకేశవరావు, కోటిరెడ్డి ఉన్నారు.



తుఫాను ప్రభావంతో పంట పొలాలలో చేరిన వర్షపు నీరు

పంట పొలాలు ముంపునకు గురికాకుండా తక్షణ చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఇటీవల ముందా తుఫాను ప్రభావంతో అధిక వర్షాలు కురిసి, పంట పొలాలలో వర్షపు నీరు చేరి రైతులు ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే రైతుల పంట పొలాలు ముంపుకు గురి కాకుండా ప్రభుత్వ అధికారులు చర్యలు చేపట్టాలని, మాజీ తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు ఆళ్ల చంద్రశేఖరరెడ్డి శనివారం ప్రభుత్వ అధికారులను కోరారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడికక్కడే పంట కంద, అరటి, పసుపు వంటి పొలాలలో వర్షపు నీరు నిలబడి పంటలు దెబ్బ తినే పరిస్థితి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక శాసనసభ్యులు ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకొని, రైతుల పంట పొలాలు దెబ్బ తినకుండా పూడుకు పోయిన కందకాల ను శుభ్రం చేయించి, వర్షపు నీరు బయటికి పోయే విధంగా చర్యలు చేపట్టాలని చంద్రశేఖర రెడ్డి కోరారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

బాధితులకు ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి - మంగళగిరి

తుపాను వల్ల నిరాశరులైన పేదలకు శనివారం సాయంత్రం మంగళగిరి పట్టణంలో దేవస్థానం వద్ద గల కళావేదికలో బాధితులకు నగదు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ ఎస్.ఆలింభాష, టీటీడీ బోర్డు సభ్యురాలు టి.జానకీదేవి, టిడిపి పట్టణ అధ్యక్షులు పి మహేష్, ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, పి ఏడుకొండలు, ఏ నాగబాబు, జి రాఘవ, తదితరులు పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో టిడిపి కూటమి నాయకులు, వీఆర్వోలు తదితరులు పాల్గన్నారు.

పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి

ప్రజాశక్తి - మంగళగిరి

ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు దేవతి భవన్నారాయణ ఆధ్వర్యంలో శనివారం మెయిన్ బజార్లో గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఆంధ్ర రాష్ట్ర ఏర్పడడానికి పొట్టి శ్రీరాములు చేసిన కఅషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం సూర్య వేణుగోపాలకఅష్ణ, పి.మురళీకఅష్ణ, బి.తాండవ కృష్ణ, వి.సురేష్, సిహెచ్ వాసు, ఎన్ వాసు, సిహెచ్. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి - దుగ్గిరాల

తుపానుసమయంలో పునరావాస కేంద్రాలలో ఆశ్రయం పొందిన వారికి శనివారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యాడ్ చైర్మన్ ఉన్నం ఝూన్సీ తెలుగుదేశం పార్టీ నాయకులు గద్దె శ్రీనివాస్, వి.నరసింహారావు మాజీ ఎంపీపీ వెనిగళ్ళ కృష్ణ ప్రసాద్, పటాన్ జున్ను ఖాన్, కరీముల్లా, షేక్ ఫిరోజ్, బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరే కించండి

ప్రజాశక్తి- తాడేపల్లి

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో వైద్య కళాశాలలో ప్రైవేటీకరించటాన్ని ప్రజలు వ్యతిరేకించాలని వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి కోరారు. శనివారం స్థానిక 23వ వార్డు, 9వ వార్డు, డోలాస్‌నగర్‌లో సంతకాలు సేకరించారు. కార్యక్రమంలో తాడేపల్లి పట్టణ అధ్యక్షులు, పొన్నూరు నియోజకవర్గ పరిశీలకులు బుర్రముక్కు వేణుగోపాల స్వామి రెడ్డి, ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, వై.మల్లికార్జున్ రెడ్డి, నాగేంద్ర, ఎ.శ్రావణ్, మహేష్ రెడ్డి, బి.కిషోర్, జి.రాంబాబు, వి.రామచంద్రారెడ్డి, ఎన్.ఆనంద్, పి.నాని, ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాలకు కార్మికులు సిద్ధం కావాలి

ప్రజాశక్తి- తాడేపల్లి



మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

కార్మిక వర్గ సమస్యలపై రాజీలేని పోరాటాల నిర్వహిస్తూ, వర్గ పోరాటాలు దిశ దశ చూపించే దిక్సూచిగా సిఐటియు పనిచేస్తుందని పట్టణ నాయకులు బూరగ వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం తాడేపల్లి పట్టణంలోని కృష్ణనగర్ మున్సిపల్ కార్మికుల మచ్చు మచ్చర పాయింట్లు వద్ద జరిగిన మున్సిపల్ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పాలకవర్గాల అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు ఉద్యమించేందుకే కార్మిక వర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నేటి మధ్యాహ్నం ప్రకాష్ నగర్‌లోని సిఐటియు కార్యాలయంలో పట్టణ మహాసభ జరుగుతుందని చెప్పారు. మొత్తం మున్సిపల్ కార్మికులందరూ మహాసభలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేరీ, సతీషు, రాంబాబు,శీను, కామాక్షి, తదితరులు పాల్గొన్నారు.

చిర్రావూరులో నూతన లబ్ధిదార్లకు పింఛన్లు పంపిణీ



పింఛన్లు పంపిణీ చేస్తున్న మంగళగిరి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వీరిశెట్టి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎన్టీఆర్ భరోసా కొత్త పింఛన్లు పంపిణీ కార్యక్రమం శనివారం ఎంటిఎంసీ పరిధిలోని చిర్రావూరు గ్రామంలో జరిగింది. పలువురు లబ్ధిదారులకు గ్రామ సచివాలయ అధికారులు , టిడిపి నాయకులు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంగళగిరి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వీరిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ తుఫాన్ వచ్చి, రాష్ట్రంలో ఇబ్బందుల పరిస్థితులు ఎదుర్కొంటున్నా సిఎం చంద్రబాబు పింఛన్లు ఒకటవ తారీఖునే పంపిణీ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ అధికారులు, టిడిపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి ప్రతిష్టాత్మక ఐఐఆర్ఎఫ్ అవార్డు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఏపీ ఎస్ ఆర్ ఎం యూనివర్సిటీకి జాతీయ స్థాయిలో పేరున్న ఐఐఆర్ఎఫ్ అవార్డు లభించింది. పరిశ్రమలు, పారిశ్రామిక వర్గాలతో బలమైన సంబంధాలు కలిగి ఉండటంతో పాటు విద్యార్థులకు దోహదపడే కేంద్రీకృత కార్యక్రమాలను నిర్వహించడంలో యూనివర్సిటీ కనబరుస్తున్న కృషిని ప్రామాణికంగా తీసుకొని ఐ ఐ ఆర్ ఎఫ్ కమిటీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీని ఎడ్యుకేషన్ ఇంపాక్ట్ అవార్డు 2026కు ఎంపిక చేసింది. సోమవారం సాయంత్రం న్యూఢిల్లీలో ఐఐఆర్ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఎనిమిదవ వార్షిక ఇండస్ట్రీ అకాడమీ సమ్మేళనంలో ఈ పురస్కారాన్ని అందజేశారు. ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ ఆచార్య సిహెచ్.సతీష్‌కుమార్, డాక్టర్ కార్తీక్ రాజేంద్రన్లతో పాటు యూనివర్సిటీ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ పంకజ్ బల్వేరియా అందుకున్నారు.

ప్రొఫెసర్లకు ఉత్తమ అధ్యాపక అవార్డులు

యూనివర్సిటీ కి చెందిన ప్రొఫెసర్లు డాక్టర్



అవార్డు అందజేస్తున్న నిర్వాహకులు

కె.ఎ.సునీత, డాక్టర్ తోసిఫ్ ఖాన్‌లకు ఇదే వేదికపై పద్మభూషణ్ మురళీ మనోహర్ జోషి ఉత్తమ అధ్యాపక అవార్డులను ప్రధానం చేశారు. సీనియర్ నేత మురళీ మనోహర్ జోషి చేతుల మీదుగా డాక్టర్ సునీత, డాక్టర్ ఖాన్ లు పురస్కారాలను అందుకున్నారు. వీరిద్దరికీ యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ పి.సత్యనారాయణన్ అభినందనలు తెలిపారు.

ఎఎన్‌యులో డాక్టర్ రెడ్డి లేబొరేటరీస్ ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి మరో గౌరవ క్షణం లభించింది. విశ్వవిద్యాలయం వివిధ జీవశాస్త్ర విభాగాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు హైదరాబాద్ లోని ప్రముఖ ఔషధ సంస్థ డాక్టర్ రెడ్డి లేబొరేటరీస్‌లో ఆరు నెలల ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌కి ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ నవంబర్ 3 నుండి మే 31 వరకు 2025 నిర్వహించబడుతుంది. ఈ కాలంలో ప్రతి విద్యార్థికి నెలకు 25,000 రూపాయల స్టైపెండ్ అందజేయబడుతుంది. ఇంటర్న్‌షిప్ విజయవంతంగా పూర్తి చేసిన తరువాత, విద్యార్థులకు సంవత్సరానికి 5 లక్షల రూపాయల వేతనంతో శాశ్వత నియామకం కల్పించబడుతుంది. ఎంపికైన విద్యార్థుల్లో బోటనీ మరియు మైక్రోబయాలజీ విభాగం నుండి అరిస లక్ష్మి అనుష, జి. సత్తిబాబు, భావనా, బయోకెమిస్ట్రీ విభాగం నుండి వేమూరి శైలజ , బయోటెక్నాలజీ విభాగం నుండి రోహిణి లింగుడు, సొంగా అజయ్ సుజిత్ ఎంపికయ్యారు. ఉపకులపతి ప్రొఫెసర్ కె. గంగాధరరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. సింహాచలం, మరియు యూనివర్సిటీ సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. వీరయ్య, బోటనీ, మైక్రోబయాలజీ విభాగాధిపతి డా. వి. ఉమామహేశ్వరరావు, బయోకెమిస్ట్రీ విభాగాధిపతి డా. పి. కిరణ్మయి, బయోటెక్నాలజీ విభాగాధిపతి డా. పి. సుధాకర్ ఎంపికైన ద్యార్థులకు అభినందనలు తెలిపారు. విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విద్యార్థులు ఈ విజయాన్ని ఆనందంగా స్వాగతించారు.

మండల స్థాయి క్విజ్ పోటీల్లో మాచవరం స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - పొన్నూరు

పొన్నూరు మండల స్థాయి రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా విద్యార్థులలో రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించేందుకు ఎంఈఓ ఆధ్వర్యంలో రాజ్యాంగంపై నిర్వహిస్తున్న క్విజ్ పోటీలలో మండల పరిధిలోని మాచవరం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తమ ప్రతిభను కనబరిచి నియోజకవర్గస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాచవరం ప్రధానోపాధ్యాయులు షేక్ మహబూబ్ బాషా తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బహుమతులు అందజేస్తామన్నారు. పొన్నూరు ధూపం రాజు, కె.విజయభాస్కర్, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పలువురు ప్రముఖులు అభినందించారు.



నినాదాలు చేస్తున్న కార్మికులు

333వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

చట్టపరంగా తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శనివారం నాటికి3 33 రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో బొందలపాటి సూర్యప్రకాష్, చిట్టి మల్లపిచ్చయ్య, దామవరపునాగేశ్వరావు, రావూరి ఇశ్రాయిల్, మల్లెగురవయ్య కూర్చున్నారు. దీక్షలను బూరగ అంకయ్య, షైక్ సుభాని, పోతంశెట్టి హనుమంత్ రావు,ఎం ఆశీర్వాదం, తుపాకుల నాగేశ్వరావు, రహీమ్తుల్లా ప్రారంభించారు. కార్యక్రమంలో మహిళమండలి కార్యకర్తలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



పింఛన్ అందజేస్తున్న తహశీల్దార్ సుజాత

బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మండలం లో మొ0ధ తుఫాన్ ప్రభావం వలన నిరాశ్రయులైన పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందిన బాధితులకు తహసీల్దార్ సుజాత శనివారం మూడువేల రూపాయలు నగదు అందజేశారు. శుక్రవారం 25 కేజీల బియ్యం మరియు సరుకులు పంపిణీ చేయగా శనివారం వారికి నగదును తహసీల్దార్ కార్యాలయం లో అందజేశారు. తహసీల్దార్ సుజాత మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం అందరు సమిష్టిగా పనిచేయడం వలన ప్రాణ నష్టం లేకుండా పని చేశాము అన్నారు. తెలుగు దేశం పార్టీ మండల కన్వీనర్ గింజుపల్లి శివరామ్ ప్రసాద్, ఎమ్మెల్యే రామాంజనేయులు అధికారులను అప్రమత్తం చేసి వారితో పాటు నాయకులను కూడా అప్రమత్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర బ్యూటి ఫికేషన్ డైరెక్టర్ పెంట రెడ్డి, మాజీ జడ్పీటీసీ భాగ్యరావు, మాజీ ఎంపీపీ శ్రీనివాసరావు, కాకాని సురేష్, చిన్నం శ్రీకాంత్,సదాశివరావు, సుబ్బారావు,తదితరులు పాల్గొన్నారు



శంకుస్థాపన చేస్తున్న ఛైర్‌పర్సన్

రూ.1.46 కోట్లతో రోడ్లు నిర్మాణం

పట్టణంలో రూ.1.46 కోట్ల అంచనా వ్యయంతో అభివఅద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక చెప్పారు. పురపాలక సంఘం పరిధిలో 2, 4, 5, 7, 8, 9 వార్డులలో సిసి రోడ్లు, సిసి డ డ్రైన్లు, కల్వర్ట నిర్మాణానికి శనివారం ఆమె శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ మాలేపాటి హరిప్రసాద్, కమిషనర్ జె.రామ ప్పలనాయుడు, వార్డు కౌన్సిలర్లు అన్నాబత్తుని పద్మజ, అడుసు మల్లి వెంకటేశ్వర రావు, తోట రఘురామ్, డిఇఇ శ్రీనివాసులు, ఎఇ సునీల్ కుమార్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం అగ్రగామి

ప్రజాశక్తి - దుగ్గిరాల

సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం అగ్రగామిగా ఉన్నదని ఎంపీపీ షేక్ జబీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఐ సునీత ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావు మాజీ ఎంపీపీ వెనిగళ్ళ కృష్ణ ప్రసాద్, కథంకేశంనేని శ్రీఅనిత పాల్గొన్నారు.



పరీక్షలు చేయించుకుంటున్న ప్రజలు

సాయిరత్న స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం

ప్రజాశక్తి - గుంటూరు

గుంటూరు రూరల్, అడవి తక్కెళ్లపాడులోని టిడ్కో గృహాలలో శనివారం గుంటూరు నగరంలోని సాయిరత్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ సిహెచ్.ఎల్.ఎస్ హర్షిత మాట్లాడుతూ సాయిరత్న హాస్పిటల్ ఆధ్వర్యంలో పేదలకు ఉచిత పరీక్షలు బీపీ, షుగర్, కొన్ని రకాల రక్త పరీక్షలు చేసి మందులు కూడా ఉచితంగా అందజేశామన్నారు. ఈ క్యాంపులో 150 మందికి ఉచితంగా చికిత్స అందించినట్లు తెలిపారు. సీనియర్ న్యూరాలజిస్ట్ డాక్టర్. సిహెచ్ శివరామకృష్ణ మెదడుకు, నరములకు సంబంధించి రోగులను పరీక్షలు చేసి మందులు ఉచితంగా ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది సుధారాణి, వెంకటేశ్వర్లు, శిరీష, మున్నా, మణికుమార్, తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనుల గురించి కమిషనర్‌కు వివరిస్తున్న అధికారులు

మోడల్ అమృత్ సరోవర్ పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి - గుంటూరు

గుంటూరు రూరల్ మండలం వెంగళయపాలెంలోని ఊరి చెరువును మోడల్ అమృత్ సరోవర్ అభివృద్ధికి చేపట్టిన పనులను శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ కమిషనర్ కృష్ణతేజ పరిశీలించారు. పనులు వారం రోజులలో పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల నాణ్యతలో రాజీపడరాదని అధికారులకు స్పష్టం చేశారు. పిఎంకెఎస్‌వై 2.0 కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న ఈ పనులలో చెరువు కరకట్టను పటిష్టం చేయటం, వాకింగ్‌ట్రాక్ ఏర్పాటు, సోలార్‌లైట్లు ఏర్పాటు, ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ పార్క్ వంటి పనులు చేపట్టటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రామీణాభివృద్ధి అదనపు సంచాలకులు శివప్రసాద్, సంయుక్త సంచాలకులు సునీత, పనుల పర్యవేక్షణ అధికారులు శాంతారామ్, జిల్లా నీటియాజమాన్య సంస్థ పీడీ వి.శంకర్, జిల్లా పంచాయతీ అధికారి సాయికుమార్, ఎంపిడిఒ బి.శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపిడిఒ కె.శ్రీనివాసరావు, సర్పంచ్ లలితకుమారి తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న విద్యార్థిని

కళ్లం కాలేజీలో మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి- గుంటూరు

చౌడవరంలోని కళ్లం ఇంజినీరింగ్ కాలేజి వ్యవస్థాపక చైర్మన్ కళ్లం హరనాథరెడ్డి జయంతి సందర్భంగా శనివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గని రక్తం చేశారు. ఈ శిబిరాన్ని కళావాల చైర్మన్ కళ్లం మోహన్‌రెడ్డి ప్రారంభించారుదీ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఉమాశంకర్‌రెడ్డా మాట్లాడుతూ రక్తదానం అనేది ప్రాణదానంతో సమానం అన్నారు.ప్రిన్సిపాల్ డాక్టర్ బిఎస్‌బి రెడ్డి,, కార్యక్రమానికి రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్‌బ్యాంకు సిబ్బంది, నీడ్స్ తలసేమియా బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, హెచ్‌డిఎఫ్‌సి వైస్ ప్రెసిడెంట్ గిరిబాబు, డిప్యూటీ వైస్‌ప్రెసిడెంట్ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచానికి సోషలిస్టు వెలుగులు పంచిన సోవియట్

సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ

ప్రజాశక్తి- తాడేపల్లి

ప్రపంచానికి సోషలిస్టు వెలుగులు పంచిన సోవియట్ యూనియన్ ప్రపంచ ప్రజలకు కొత్త మార్గాన్ని చూపించిందని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ తెలిపారు. శనివారం రాజధాని ముఖద్వారం అయినా ఉండవల్లిలో సోవియట్ విప్లవ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల ఏడో తేదీ సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు గుంటూరు వస్తున్న సందర్భంగా జరిగే సభ కోసం ముద్రించిన కరపత్రాలను జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేతాజీ మాట్లాడుతూ 1917 నవంబర్ 7వ తేదీన సోవియట్ యూనియన్‌లో మొట్టమొదటి శ్రామిక వర్గ రాజ్యం అధికారంలోకి వచ్చిందని చెప్పారు. కార్మిక వర్గానికి ఎనిమిది గంటల పని



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

విధానంతో పాటు విద్య, వైద్యం, అందరికీ పని, గృహ, వసతి, వృద్ధాప్యంలో ప్రజలకు భరోసా, రైతన్నకు వారి శ్రమకు తగ్గ ఫలితం, సాంస్కృతికంగా వివిధ నైపుణ్యాలు గల ప్రజలకు ఆయా రంగాల్లో అభివృద్ధికి సోషలిస్ట్ ప్రభుత్వం పని చేసిందని పేర్కొన్నారు. విప్లవం విజయవంతమైన సందర్భంగా ఇవన్నీ ప్రజలకు సమకూరాయని తెలిపారు. మహిళలకు సమాన హక్కులతో పాటు, మైనార్టీ జాతుల పట్ల వివక్ష రూపుమాపి, దేశ ప్రజలందరినీ సమానంగా పరిగణించబడిందని వివరించారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో కూడా గణనీయమైన అభివఅద్ధి సాధించడం జరిగిందని చెప్పారు. రెండో ప్రపంచ యుద్ధంలో రెండు కోట్ల మంది ప్రజల ప్రాణాలను త్యాగం చేసి పాసిజం ప్రమాదం నుండి రక్షించడం జరిగిందని పేర్కొన్నారు. 35 ఏళ్ల అనంతరం కూడా పెట్టుబడిదారీ విధానం పరిష్కరించలేని అనేక సమస్యలు తిష్ట వేశాయని తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కరించలే నీ పెట్టుబడి దారి విధానానికి వ్యతిరేకంగా ఆయన దేశంలోని యువత సోషలిజం గురించి ఆలోచిస్తున్నారని చెప్పారు. దేశంలో, రాష్ట్రంలో ధరల పెరుగుదల, నిరుద్యోగం, అవినీతి, వ్యవసాయ సంక్షోభం, తీవ్ర అసమానతలు, మహిళలపై అఘాయిత్యాలు, కుల వివక్ష సమస్యలు తీవ్రమయాయని ఆందోళన వెలిబుచ్చారు. ఈ సందర్భంగా గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఏడో తేదీ జరిగే సభకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు, ఎం.రవి, ఈమని అప్పారావు, కె.నళినీకాంత్, బూరుగ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో గత జులై ఆగస్టు నెలలో జరిగిన బీఈడీ 1/2 రెండవ సెమిస్టర్, స్పెషల్ బీఈడీ 1 /2 రెండవ సెమిస్టర్ , బీటెక్ 2/4 2వ సెమిస్టర్, నానో టెక్నాలజీ 1/4, 2/5 సెమిస్టర్ , ఎంటెక్ 2/2 4వ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు సి ఈ ఆలపాటి శివప్రసాద్ శనివారం తెలిపారు. రీవాల్యుయేషన్ కొరకు నవంబర్ 10వ తేదీ లోపు ఒక్కొక్క పేపర్ కు రూ.1860లు చొప్పున చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఫిబ్రవరిలో జరిగిన బీఈడీ రెండవ సెమిస్టర్ రీవాల్యుయేషన్ పరీక్షల ఫలితాలను, ఏప్రిల్‌లో జరిగిన ఎల్ ఎల్ ఎం మూడో సెమిస్టర్ రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేశారు.



సరుకులు అందచేస్తున్న మేయర్, డాక్టర్ రాఘవశర్మ, డాక్టర్ విజయ

మొంథా తుపాను బాధితులకు విశ్రాంత అధ్యాపకురాలి సాయం

ప్రజాశక్తి - గుంటూరు

స్థానిక నాగరాజు కాలనీలోని మొంథా తుపాను బాధితులకు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు బియ్యం, కందిపప్పు, నూనె తదితర వస్తువులు ప్రభుత్వ మహిళా కాలేజి విశ్రాంత అధ్యాపకురాలు మేకా తులసమ్మ స్థానిక లలితా హాస్పిటల్ ప్రాంగణంలో అందచేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ కోవెలమూడి రవీంద్ర, హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ పి.వి.రాఘవశర్మ, డాక్టర్ పి.విజయ, డాక్టర్ పి.అనురాగ్, డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు హాస్పిటల్ సిబ్బంది పాల్గన్నారు. తులసమ్మ గతంలో విజవాడ తుపాను బాధితులకు సిఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.5 లక్షలు అందచేశారని నగర మేయర్ గుర్తు చేశారు.

మధ్యాహ్న భోజనం వండుతుండగా గ్యాస్ లీక్

ప్రజాశక్తి - తాడికొండ

మండలంలోని లచ్చనగుడిపూడి గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో భోజనం వండుతున్న సమయములో కిచెన్‌లో గ్యాస్ సిలెండర్ నుండి గ్యాస్ లీక్ అవ్వడంతో మంటలు ఎగిసి పడ్డాయి. గమనించిన ఉపాధ్యాయులు స్పందించి వెంటనే వంటచేస్తున్న సంతోషమ్మను బయటకు తరలించారు. మంటలు అదుపుచేశారు. విషయము తెలుసుకున్న జిల్లా విద్యాశాఖాధికారి రేణుక, అసిస్టెంట్ డైరెక్టర్ ఎండిఎం రాజేశ్వరి, పాఠశాలకు చేరుకొని ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నారు. సిలెండర్ రెగ్యులేటర్ పైపు మార్చడం వలన, ఒకవైపు సరిగా బిగించనందున మంటలు ఎగిసి పడ్డట్లు ఉపాధ్యాయులు



గ్యాస్ పైపును పరిశీలిస్తున్న డీఈవో రేణుక

తెలిపారు. ఈ ప్రమాదంలో విద్యార్థులకు ఎటువంటి ఉపాధ్యాయులకు ఎటువంటి ప్రమాదం జరుగకపోవడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. మండల విద్యాశాఖ అధికారి టి.ఇందిరా తదితరులు డీఈవో వెంట ఉన్నారు.

గుంటూరు కార్పొరేషన్‌లో అవినీతి తిమింగలాలు

వీక్షణం

గుంటూరు కార్పొరేషన్ లో ఉద్యోగులు, అధికారుల అవినీతి నానాటికి పెచ్చు మీరీ పోతుంది. దొరికితే దొంగ... లేదంటే దొర అనే చందం గా పలువురు ఉద్యోగుల అవినీతి తారా స్థాయికి చేరింది. కమిషనర్ గా ఎవరు ఉన్నా సరియైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల కార్పొరేషన్ లో అవినీతి మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగుతుంది. ఏదో సమయం లో వివిధ స్థాయిల్లో పరిశీలన జరిగితే అవినీతి అక్రమాలు బయట పడుతున్నాయి. అప్పుడు చర్యలు తీసుకుంటున్నా అప్పటికే జరగాల్సిన నష్టం అంతా జరిగిపోతుంది. దీంతో ప్రజల్లో కార్పొరేషన్ అధికారులు పరువు కోల్పోతున్నారు. తాజా గా రెవెన్యూ ఇన్ స్పెక్టర్ సుబ్బారావు అవినీతి భాగోతం బయటకు వచ్చింది. సుబ్బారావు అవినీతి గురించి స్పందించిన కమిషనర్ పులి శ్రీనివాసులు విచారణ చేపట్టారు. గాంధీ పార్క్ లో ప్రజల నుంచి వసూలు చేసిన రోజు వారి రుసుం తాలూకు సొమ్ములు ఖజానా కి జమ చేసుకుండా స్వాహా చేసినట్లు నిర్ధారణ కావడం తో సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గత 13 నెలల నుంచి గాంధీ పార్కు లో టికెట్ కౌంటర్ల నుంచి వసూలు చేసిన రూ.6,44,875లను మునిసిపల్ కార్పోరేషన్ ఖజానా కి చెల్లించకపోవడంపై రెవెన్యూ ఇన్ స్పెక్టర్ కె.సుబ్బారావుని విధుల నుండి సస్పెండ్ చేసినట్లు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శనివారం తెలిపారు. టికెట్ కౌంటర్ సిబ్బంది నుండి వసూళు చేసిన నగదుని జిఎంసి ఖజానా కి చెల్లించకుండా స్వాహా చేసినట్టు గుర్తించారు. సుబ్బారావు పై క్రిమినల్ కేసు నమోదుకి ఆదేశించారు. నగరపాలక సంస్థకు చెల్లించే మరుగుదొడ్లు, కళ్యాణ మండపాలు తదితర పన్ను చెల్లింపుపై పూర్తి స్థాయి విచారణ చేసి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వివిధ రూపాల్లో వసూలు చేస్తున్న సొమ్ము ఖజానాకి జమ చేయకుండా స్వాహా చేసినా సంబంధిత డిప్యూటీ కమిషనర్ లు పట్టించుకోలేదని విమర్శలు ఉన్నాయి. నగరం లోనీ వివిధ ప్రాంతాల్లో ప్రజల నుంచి వసూలు చేస్తున్న సొమ్ము ఉద్యోగులు ఎంత స్వాహా చేస్తున్నారో ... ఎంత ఖజానా కి జమ చేస్తున్నారు..? అనే అంశంలో తగిన వివరాలు అధికారుల వద్ద ఉండటం లేదు. రెవెన్యూ విభాగంలో డిప్యూటీ కమిషనర్ల పాత్రపై ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఆస్తి పన్ను నిర్ధారణ, బకాయిలు వసూళ్లలో కూడా అనేక ఫిర్యాదులు ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో ఇలాగే అనధికారికంగా లక్షల్లో ఆసీలు వసూలు చేసి ఖజానాకు జమ చేయకుండా పలువురు ఉద్యోగులు అప్పటి అధికార పార్టీ నాయకులు భారీగా అక్రమాలకు పాల్పడినట్టు ఆరోపణలు వచ్చాయి. దీనిపై ఇప్పటివరకు ఎటువంటి విచారణ జరగలేదు. కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లుల తాలూకు సొమ్ము ను స్వాహా చేసిన ఉదంతంలో అకౌంట్స్ విభాగంలో కీలక ఉద్యోగి సిరిల్ పాల్ ను అప్పటి కమిషనర్ కీర్తి చేకూరి సస్పెండ్ చేశారు. పోలీస్ కేసు కూడా నమోదు చేశారు. రూ. 45 లక్షల నిధులు స్వాహా చేసినట్టు గుర్తించారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో కూడా పలు అవినీతి అక్రమాలకు సంబంధించి ఇప్పటికే పలువురు అధికారులపై చర్యలు తీసుకున్నారు. ఇటీవల టౌన్ ప్లానింగ్ అధికారిని అవినీతి ఆరోపణలు రావడంతో పల్నాడు జిల్లాకు బదిలీ చేశారు.

ఏ.వి.డి.శర్మ